
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 09, అక్టోబర్ 2024 16 పేజీలు





## ఫ్యామిలి డిజిటల్ కార్డు సర్వే, నమోదు ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలి

- ఎల్ఆర్ఎస్ అనుమతులకు త్రిసభ్య కమిటి
- మున్సిపల్ పన్నులు వంద శాతం వసూలు చేయాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ సందలాల్ పవార్

16వ పేజీలో...

# భూకంపాన్ని తలపిస్తున్న బాంబుల మోతలు

## పోలీసు యంత్రాంగానికే బురిడీ

- దొడ్డిదారిన చేరుతున్న పేలుడు పదార్థాలు
- రెచ్చిపోతున్న అక్రమ మైనింగ్ మాఫియా
- అక్రమక్వారీల నిర్వహణపై కలెక్టర్ కన్నెర్ర
- కార్యాలయాల నుంచి కదలని అధికార యంత్రాంగం
- రాష్ట్ర స్థాయి అధికార యంత్రాంగానికి మొర పెట్టుకుంటున్న బాధితులు

భువనగిరి, ప్రభాతవార్త : భూకంపాన్ని తలపించే తరహాలో క్వారీలలో బాంబుల మోతలు కొనసాగుతున్నాయి. ఫలితంగా కొండలు పగులుగుతన్నాయి. ఇండ్లు దెబ్బతింటున్నాయి. ఎప్పుడు ఏ రాయి వచ్చి మీద పడుతుందోనని క్వారీలకు సమీపంలోని నివాసాల ప్రజానీకం బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీస్తున్నారు. కనీసం రాత్రి వేళల్లో కంటి నిండా నిద్రపోకుండా జాగరాలు ఉండాల్సిన దుస్థితి నెలకొన్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారని స్థానిక ప్రజానీకం తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు. యాదాద్రి జిల్లాలో ఖనిజ సంపద పుష్కలంగా ఉండడంతో అక్రమ క్వారీలు నిర్వహించే మైనింగ్ మాఫియా ఈ ప్రాంతంపై కన్నేసింది. కోట్లాది రూపాయల విలువ చేసే ఖనిజ సంపద కళ్ళెదుటనే దొడ్డి దారిన తరలి పోతున్నా కొరడా ఝులిపించే నాధుడే దిక్కులేకుండా పోయారు. ఈ అక్రమ మైనింగ్ క్వారీల, క్రషర్ల నిర్వాకంతో రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికార యంత్రాంగానికి కాసుల వర్షం కురిపిస్తుంది.






2 లో..

# భూసార పరీక్షల్లో .. విద్యార్థులు

- సాయి హెల్త్ ప్రోగ్రాం ప్రాజెక్టును ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం
- దశలవారీగా పాఠశాలలు ఎంపిక
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడు పాఠశాలలు ఎంపిక
- విద్యార్థులకు శిక్షణ పూర్తి
- వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు
- విద్యార్థుల వివరాలు ప్రత్యేక పోర్టల్‌లో నమోదు

ప్రభాతవార్త, సూర్యాపేట :
పంటల సాగులో సేంద్రీయ ఎరువులను వాడకుండా ఇష్టానుసారంగా రసాయన ఎరువులు వాడుతున్నారు. గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు సేంద్రియ ఎరువులు వాడాలని సూచిస్తున్నప్పటికి రైతులు మాత్రం పెడచెవిన పెడుతున్నారు. రైతు వేదికల్లో వానాకాలం, యాసంగి సీజన్లలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. పంటల సాగుల్లో ఎరువులు, క్రిమిసంహారక మందులు ఏ మోతాదులో వాడాలో వివరిస్తున్నారు. భూసారం దెబ్బతినకుండా ఉండేందుకు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సూచిస్తున్నారు. సేంద్రియ ఎరువుల వాడకంతో పెట్టుబడి

2 లో..



# నిబంధనల మేరకు ఎమ్మెల్సీ ఓటర్ జాబితా రూపకల్పన

- నవంబర్ 6లోపు ఓట్లు నమోదు చేసుకోవాలి
- ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి
- డిసెంబర్ 9లోపు డ్రాఫ్ట్ ఓటర్ జాబితాపై అభ్యంతరాల స్వీకరణ
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

ప్రభాతవార్త, సూర్యాపేట :
రాష్ట్రంలో త్వరలో ఖాళీ కానున్న టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ జాబితా రూపకల్పన నిబందనల ప్రకారం పక్కాగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నాగిరెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, అదనపు కలెక్టర్ (అదనపు కలెక్టర్ రెవెన్యూ) బియస్ లతతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్

2లో...



## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

-శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

5లో...

# భూకంపాన్ని తలపిస్తున్న బాంబుల మోతలు

**(మొదటి పేజీ తరువాయి..)**

జిల్లాలోని బొమ్మలరామారం, పోచంపల్లి, చౌటుప్పల్, తుర్కపల్లి మండలాల్లో ప్రకృతి రమణీయంగా ఉన్న గుట్టలపై గత కొంతకాలంగా మైనింగ్ నిర్వాహకులు బాంబుల మోతతో నిబందనలకు విరుద్ధంగా విధ్వంసం సృష్టిస్తున్నారు. వాస్తవంగా క్వారీ నిర్వహణకు అనుమతి పొందిన ఏరియాలో మైనింగ్ తవ్వకాలు జరపకుండా వాటికి సమీపంలో గల ప్రభుత్వ భూముల్లో కాలు పెడుతూ ప్రభుత్వానికి రాయల్టీని ఎగకొట్టడంతో పాటు అక్రమంగా ఖనిజ సంపదను తొంచి వేస్తూ మాఫియా రాజ్యాన్ని ఏలుతున్న కన్నెత్తి చూసే నాధుడే కరువయ్యారు. దొడ్డిదారిన పోలీసు అధికార యంత్రాంగానికి బురిడి కొట్టించే తరహాలో గుట్టుచప్పుడు కాకుండా పేలుడు పదార్ధాలను యాదాద్రి జిల్లాలో కొంతమంది క్రషర్ క్వారీల నిర్వహకులు దిగుమతి చేసుకుంటూ తమ వ్యాపారాలను మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. ఎవ్వరి మామూళ్ళు వారికి ఇస్తున్నాం, తమకు రాజకీయ నేతల ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయంటూ మేకపోతూ గాంభీర్యం ప్రదర్శిస్తూనే అక్రమంగా కొనసాగుతున్న మైనింగ్ క్వారీల జోలికి రాకుండా జిల్లా స్థాయిలోని ఒక కీలక అధికారిచే రాయభారం నడుపుతూ జిల్లా కలెక్టర్‌కు స్పష్టమైన క్షేత్రస్థాయి నివేదికలు వెళ్లకుండా అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పోచంపల్లి, బొమ్మలరామారం మండలంలో మైనింగ్ మాఫియా కాలుష్య నియంత్రణ అధికారులను సైతం తమ చెప్పుచేతిల్లోకి తీసుకుని నిబందనలకు తూట్లు పొడుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారన్న ఆరోపణలు ఇటీవల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదుల రూపకంగా వెళ్ళడంతో ఎక్కడ తమ అక్రమాల బాగోతం బయట పడుతుందేమోనని ఫిర్యాదు దారులతో రాజీ కుదుర్చుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇదిలా ఉండగా ... జిల్లా స్థాయి అధికార యంత్రాంగం డీజీపీఎస్, ఈటీఎస్ సర్వేలతో క్షేత్రస్థాయిలో సర్వే చేయిస్తే అనేక అక్రమాలు వెలుగులోకి వస్తాయని బావిస్తున్న కొంతమంది క్రషర్ నిర్వాహకులు తన రాజకీయ పలుకుబడిని ఉపయోగిస్తూ జిల్లా అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలోకి రాకుండా అడ్డుకునే ప్రయత్నాలను ముమ్మరం చేశారు.



**-ఒక చోట అనుమతి .. మరో చోట తవ్వకాలు**

జిల్లాలో లీజుదారులు ఒక అనుమతి తీసుకుని, మరో చోట తవ్వకాలు సాగించి అక్రమాలకు పాల్పడుతున్నారు. మరికొందరు అనుమతి పొందిన ప్రాంతం హద్దులు దాటి తవ్వకాలు జరుపుతున్నారు. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీలో భారీగా కోత పడుతుంది. సర్వేలో వెల్లడైన వివరాల ప్రకారం కొంతమంది మైనింగ్ యజమానులకు నోటీసులు జారీ అయ్యాయి. తీవ్రత ఆధారంగా పెనాల్టీ వేసే ప్రయత్నాలు చేస్తుండడంతో బొమ్మలరామారం మండలంలో పదుల సంఖ్యలో క్రషర్‌లు నిర్వహించే ఒక క్వారీ యజమాని రాష్ట్ర స్థాయిలో రాజకీయంగా తనకు ఒక కీలకనేతతో పరిచయాలు ఉన్నాయని, క్వారీల జోలికి వస్తే ఎంతటి స్థాయి అధికారి అయినా వదిలిపెట్టే ప్రసక్తే లేదంటూ మైనింగ్ అక్రమాలను నియంత్రించే కీలక శాఖ అధికారి ఎదుటనే కుండ బద్దలుకొట్టినట్లు చెప్పడం గమనార్హం.

**-డీజీపీఎస్, ఈటీఎస్ సర్వేతో వెలుగులోకి అక్రమాలు**

జిల్లాలో నిబంధనలను అతిక్రమించి మైనింగ్ లీజుదారులు యద్దేశ్చగా తవ్వకాలు జరుపుతున్నారు. సహజ వనరులను కూడా వదలడం లేదు. వీటిపై కొరడా జులిపించేందుకు ఆలస్యంగా నిద్రమత్తులో నుంచి మేల్కొన్న అధికార యంత్రాంగం డీజీపీఎస్, ఈటీఎస్ సర్వేలో పెద్ద ఎత్తున అక్రమాలు వెలుగు చూస్తున్నట్లు తెలుస్తుంది. ఏకంగా అటవీ శాఖ భూముల్లో అక్రమ మైనింగ్ జరుగుతున్న విషయం బయటపడుతున్నాయి.

**-అక్రమాలు వెలుగులోకి రాకుండా స్థానికేతరుల నియామకం**

అక్రమంగా కొనసాగే క్వారీల్లోని అవకతవకలు వెలుగులోకి రాకుండా కొంతమంది క్వారీ నిర్వహకులు ఒడిస్సా, ఛత్తీస్‌ఘడ్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన వ్యక్తులను క్వారీలోకి తీసుకుంటున్నారు. దీంతో క్రషర్‌లో జరిగే అవకతవకలు క్షేత్రస్థాయిలోని ప్రజానీకానికి తెలియకుండా కొంత మేర అడ్డుకోగ లుగుతున్నారు. ప్రధానంగా బొమ్మలరామారం మండలంలో సుమారుగా 50 క్వారీలు నిర్వహిస్తుండగా ... రామలింగంపల్లి, మైలారం, పెద్దపర్వతాపురం, నాగినేనిపల్లి, తిరుమలగిరి, పేరారం, మైలారం, గ్రామాలతో పాటు పోచంపల్లి మండలంలో దేశ్‌ముఖి, పిల్లాయిపల్లి, జుబ్లాక్‌పల్లి, జూలూరు, చౌటుప్పల్ మండలం లోని మల్కాపురం, కాగితాపురం, చిన్నకొండూరు, దేవులనాగారం గ్రామాల్లోని గుట్టలు మైనింగ్‌కు తవ్వకాలతో కరిగిపోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అనుమతి పొందిన ప్రదేశాలను కాకుండా ప్రభుత్వ భూముల్లో గుట్టలను తొలుస్తూ అధికారుల కండ్లుకప్పి ఖనిజ సంపదను దారి మళ్ళిస్తున్న అక్రమార్కులపై కొరడా జులిపించడంతో పాటు పోలీసు యంత్రాంగాన్ని బురిడి కొట్టిస్తూ దొడ్డిదారిన నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్ధాలను దిగుమతి చేసుకుంటున్న క్రషర్‌ల నిర్వాహకులపై ఏ మేరకు ఉక్కుపాదం మోపుతారో వేచి చూడాల్సిందే.

# నిబంధనల మేరకు ఎమ్మెల్సీ ఓటర్ జాబితా రూపకల్పన

**(మొదటి పేజీ తరువాయి..)**

జిల్లాల ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానం తేది. 29.3.2025న ఖాళీ కానున్నందున, వీటి భర్తీ కోసం ఓటరు జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం చేపట్టాలని కలెక్టర్లకు సీఈఓ ఆదేశించారు. ఓటర్ నిబందనల ప్రకారం ఎమ్మెల్సీ స్థానాలు, ఓటర్ నమోదుపై అక్టోబర్ 16, అక్టోబర్ 25న వార్త పత్రికలలో నోటీసు జారీ చేయాలని అన్నారు. ఈ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితాలను ఎన్నికల ముందు ప్రతిసారి కొత్తగా తయారు చేస్తామని, గతంలో ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వ్యక్తులు కూడా తప్పనిసరిగా ఉపాధ్యాయులు ఫారం 19 ప్రకారం పట్టభద్రులు ఫారం 18 ప్రకారం నూతనంగా ధరఖాస్తును నవంబర్ 6 లోపు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. నవంబర్ 1, 2024 ముందు 6 సంవత్సరాలలో కనీసం మూడు సంవత్సరాల పాటు సెకండరీ స్కూల్ కంటే తక్కువ స్థాయి కాకుండా విద్యా బోధనలో నిమగ్నమై ఉన్న ఉపాధ్యాయులు, నవంబర్ 1, 2024 కంటే 3 సంవత్సరాల క్రితం (1 నవంబర్ 2021) నాటికి డిగ్రీ లేదా సమాన స్థాయి విద్య పూర్తి చేసుకున్న పట్టభద్రులు ఓటరుగా నమోదు కావడానికి అర్హులని తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయులు, పట్టభద్రులు తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్లను జత చేస్తూ ఫారం 19 ప్రకారం తహసిల్దార్ కార్యాలయం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నందు మాన్యువల్ గా లేదా సిఇఓతెలంగాణ. యన్ఐసి.ఇన్ అనే వెబ్ సైట్‌లో అన్‌లైన్ ద్వారా నవంబర్ 6 లోపు దరఖాస్తు చేసుకుంటారని తెలిపారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు నవంబర్ 23న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించాలని, డిసెంబర్ 9లోపు డ్రాఫ్ట్ జాబితాపై అభ్యంత రాలను స్వీకరించి డిసెంబర్ 25లోపు పరిష్కరించాలని డిసెంబర్ 30న తుది ఓటర్ జాబితా ప్రచురించాల్సి ఉంటుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు గడువుపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, జిల్లాలోని డిగ్రీ ప్రొఫెషనల్ కాలేజీల, ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు, అర్హులైన పట్టభద్రులు తప్పనిసరిగా ఓటర్‌గా నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఓటరు జాబితా రూపొందించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై కలెక్టర్లకు శిక్షణ అందించారు. ఈ సమావేశంలో సూర్యాపేట, హుజూర్‌నగర్, రెవెన్యూ డివిజన్ అధికారులు వేణుమాధవ్, శ్రీనివాస్ కలెక్టరేట్ ఏఓ సుధర్శన్ రెడ్డి, ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ శ్రీనివాస్ రాజు, మండలాల తహసీల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఫ్యామిలి డిజిటల్ కార్డు సర్వే, నమోదు ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలి

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 8 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలో నిర్వహిస్తున్న ఫ్యామిలి డిజిటల్ కార్డు సర్వే సమాచార నమోదు ప్రక్రియ అధికారులు స క్రమంగా నిర్వహించి పూర్తి చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ సందలాల్ పవార్ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ మున్సిపాల్టీని ఆకస్మికంగా తనిఖీ చేసి అనంతరం మున్సిపాల్టీ అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ మున్సిపాల్టీలో సర్వే పైలట్ ప్రాజెక్ట్ కింద 4వవార్డులో 5 బృందాలుగా ఏర్పడి 381 గృహాల్లో సర్వే నిర్వహించినట్లు తెలిపారు. హుజూర్‌నగర్‌లో నిర్వహిస్తున్న సర్వేలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపాల్టీకి ప్రధాన ఆదాయ వనరైన పన్నుల వసూళ్ల ప్రక్రియ చురుగ్గా నిర్వహించి వంద శాతం పను ్నలు వసూలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగు కోసం అన్ని వార్డుల్లో దోమల నివారణకై ఫాగి ంగ్ చేయడంతోపాటు ప్రతిరోజు చెత్త సేకరణ చేసి స్వచ్ఛ హుజూర్‌నగర్‌గా పట్టణాన్ని అభివృద్ధి చేయాలన్నారు. పట్టణంలో చెత్తను సేకరించే విషయంలో ఆటోల నిర్వహణ కోసం ఓనర్ కం డ్రైవర్ పథకం అమలులోకి తెచ్చుకోవాలన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ కోసం 4 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని, వీటి అనుమతుల కోసం టౌన్ ప్లానింగ్, రెవిన్యూ ఆర్ఐ, ఇరిగేషన్ ఏఈలతో కూడిన ముగ్గురు అధికారులను నియమించి వారితో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించి అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్న రియల్ వ్యాపారులు సంబంధిత భూములు పూర్తిగా ప్రైవేట్ రిజిస్ట్రేషన్‌కు చెందినవై ఉండి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా నాలా పను ్నలు చెల్లించడంతోపాటు సదరు భూమిలో ప్రభుత్వ, చెరువుశిఖం భూములు ఉంటే అనుమతులు ఇవ్వడం కుదరదని తెలిపారు. సూర్యాపేట జిల్లాకు హైడ్రాతో సంబంధం లేదని తెలిపారు. హుజూర్‌నగర్ డివిజన్‌లో ఉన్న వ్యవసాయ ఆధారిత చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల సర్వే నిర్వహించి ఆ క్రమణదారులపై చర్యలు తీసుకుంటామన్నారు. తాగు నీటి విషయంలో ఆర్‌డబ్ల్యుఎస్, మున్సిపాల్టీ అధికారులు సమన్వయంతో పనిచేసి మంచినీటి కొరత పట్టణంలో లేకుండా చూడాలని కోరారు. అనంతరం ఆయన పట్ట ణంలోని ఫణిగిరి గట్టు వద్ద నిర్మిస్తున్న 2,160 సింగిల్ బెడ్రూం ఇండ్ల పునర్ నిర్మాణ పనులను పరిశీలించి ఇండ్లను అక్టోబర్ చివరి నాటికి స్లాబ్ పోయని ఇండ్లకు స్లాబ్‌లు వేయాలని డిసెంబర్ చివరి నాటికి ఇండ్లు పూర్తి స్థాయిలో అందుబాటులో తీసుకు రావాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి.శ్రీనివాసులు, మున్సిపల్ కమీషనర్ షేక్ యాకూబ్ పాషా, ఏఈ వినోద్‌కుమార్, హౌసింగ్ డీఈ జబ్బార్ అహ్మద్, ఏఈ వెంకన్న, శానిటరీ ఇన్‌సె ్పక్టర్ అశోక్, కాంట్రాక్టర్ రవీందర్, రెవి న్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూసార పరీక్షల్లో విద్యార్థులు

**(మొదటి పేజీ తరువాయి..)**

తగ్గటంతో పాటు పంట దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వివరిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. భారతదేశము వ్యవసాయ ఆధారిత దేశం. ఎక్కువ శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వ్యవసాయ రంగంలో విద్యార్థులను భాగస్వామ్యం చేసి రైతులకు పంటల సాగు, రసాయన ఎరువుల వినియోగంపై రైతులకు విద్యార్థులు అవగాహన కల్పించేలా కేంద్ర ప్రభుత్వము ఒక ప్రాజెక్టును ప్రవేశపెట్టి అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తుంది. ఈ విద్యా సంవత్సరం పాఠశాలల్లో సాయిల్ హెల్త్ ప్రోగ్రాం ప్రాజెక్టును చేపట్టింది. దేశవ్యాప్తంగా 1000 పాఠశాలలను ఎంపిక చేశారు. అందులో భాగంగానే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడు పాఠశాలలను ఎంపిక చేశారు. నల్లగొండ జిల్లాలో రెండు పాఠశాలలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఒక పాఠశాలను సాయిల్ హెల్త్ ప్రోగ్రాం ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగింది. సూర్యాపేట జిల్లాలో భూసార పరీక్ష కేంద్రం లేకపోవడంతో పాఠశాలలను ఎంపిక చేయలేదు. విద్యార్థులే నేరుగా రైతుల భూముల నుండి మట్టి నమూనాలను సేకరిస్తారు. నిత్యం పాఠశాలలకు వెళ్లే విద్యార్థులే మట్టి నమూనాలను సేకరించి వాటి ఫలితాలను రైతులకు అందజేస్తారు. విద్యార్థులకు వ్యవసాయ శాఖ అధికారులు ఎరువుల వినియోగంపై అవగాహన కల్పిస్తారు. ఆ తర్వాత విద్యార్థులు భూసార పరీక్షలు నిర్వహించి కల్పిస్తారు. ఆ తర్వాత విద్యార్థులు భూసార పరీక్షలు నిర్వహించి ఫలితాలను రైతులకు అందజేస్తారు. కొంతకాలంగా భూసార పరీక్షలు జరగడం లేదు. ఈ సంవత్సరం భూసార పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఎంపిక చేసిన పాఠశాలల్లో ఆసక్తి ఉన్న విద్యార్థుల వివరాలను ముందుగా సేకరించారు. ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేసి అందులో విద్యార్థుల పేర్లు నమోదు చేస్తున్నారు. పాఠశాలలో 7, 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థుల్లో 50మందిని ఎంపిక చేసుకోవాలి. నాలుగు నుంచి ఐదు బృందాలను ఏర్పాటు చేసుకోవాలి. మట్టి నమూనాల సేకరణ, ఫలితాలు పంటల సాగుకు సంబంధించి వివరాలను భూసార పరీక్ష కేంద్రం అధికారులు విద్యార్థులకు తెలియజేస్తారు. మట్టి నమూనాల సేకరణ, రికార్డుల నిర్వహణ, భూసార పరీక్షల ఫలితాలు ఆన్‌లైన్లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఎప్పటికప్పుడు వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలి. ఈ విషయంలో విద్యార్థులు స్వయంగా పనులను నిర్వహించాల్సి ఉంటుంది. వారికి కూడా పంటల సాగు, భూసార పరీక్షలపై అవగాహన కలుగుతుంది. భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతుంది. ఎంపిక చేసిన పాఠశాలల్లో విద్యార్థులకు శిక్షణ పూర్తి చేశారు. ఆయా పాఠశాలలకు భూసార పరీక్షల కిట్లు అందుబాటులో ఉంచారు. ఆయా పాఠశాలకు దగ్గరలో ఉండే వానాకాలం, యాసంగిపంటల కలపి 50 నమూనాలు సేకరించి ఫలితాలను రైతులకు ఇవ్వాల్సి ఉంటుంది. వ్యవసాయ శాఖ అధికారులు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తున్నారు. శిక్షణ ద్వారా ఎన్నో విషయాలను విద్యార్థులె తెలుసుకోగలుగుతున్నారు. భూసార పరీక్షలతో కలిగే ప్రయోజనాలను వివరిస్తున్నారు. నల్గొండ జిల్లాలోని జిల్లా కేంద్రీయ విద్యాలయం, చలకుర్తి జవహార్ నవోదయ విద్యాలయాన్ని ఎంపిక చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపిక చేశారు. భూసార పరీక్షా కేంద్రం లేకపోవడంతో సూర్యాపేట జిల్లాలో పాఠశాలలను ఎంపిక చేయలేదు. ఇప్పటికే విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, విద్యారంగానికి సంబంధించి పలు అంశాల్లో భాగస్వామ్యం అవుతున్నారు. ప్రస్తుతము వ్యవసాయ రంగంలో కూడా విద్యార్థుల భాగస్వామ్యం స్పష్టంగా కనపడుతుంది. దశల వారీగా పాఠశాలలను ఎంపిక చేస్తూ విద్యార్థులకు శిక్షణ ఇచ్చి భూసార పరీక్షలు చేయించేలా వారి ద్వారానే ఫలితాలను రైతులకు అందజేసేలా ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఎక్కువ శాతం మంది విద్యార్థులు రైతు కుటుంబానికి చెందినవారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ రంగంలో విద్యార్థులను భాగస్వామ్యం చేసిరైతులకు మరింత అవగాహన కల్పించేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రైతులు స్వాగతిస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షురాలిగా జానకిరెడ్డి నియామకం

నాగార్జునసాగర్ 08 ప్రభాతవార్త



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీకి చెందిన కాయితి జానకిరెడ్డిని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా నియమిస్తూ నియామకపత్రాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మెన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ జానకిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన ఉద్యమకారుల ఫోరం సమావేశంలో జానకిరెడ్డికి ఈ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మెన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ జానకిరెడ్డి తెలంగాణ రాష్ట్ర సాధనలో నాగార్జునసాగర్ కేంద్రంగా ఎన్నో ఉద్యమాలను నిర్వహించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన వంతు పాత్ర పోషించడం అభినంద నీయమని అన్నారు. రాష్ట్ర సాధనలో నాగార్జునసాగర్‌లోని యువత, టీచర్స్ యూనియన్, జర్నలిస్టుల ఫోరం, మహిళ విభాగం తదితర రంగాల వారిని ఐక్యపరిచి నాగార్జునసాగర్‌ను కేంద్రంగా చేసుకొని ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రస్థాయిలో తెలంగాణ ఉద్యమకారినిగా పేరు పొందడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా జానకిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా నియామకానికి సహకరించిన అన్ని వర్గాల వారికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పనిచేసిన ప్రతి వ్యక్తికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో జైవీర్ జన్మదిన వేడుకలు

హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 8:



అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సాగర్‌లో జైవీర్‌తో కేక్ కట్ చేయించి పంచారు. అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి హాలియా మున్సిపాలిటీలోని అమ్మవారి వద్ద జైవీర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కాకునూరి నారాయణగౌడ్, యడవల్లి నరేందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, చింతల చంద్రారెడ్డి, జూపల్లి శ్రీనివాస్, పిల్లి అంజనేయులు, గౌని రాజారమేష్‌యాదవ్, తక్కెళ్లపల్లి సైదులు, ప్రసాద్‌నాయక్, పొదిల కృష్ణ, కుక్కడపు అంజనేయులు, మజ్జిగపు అశోక్‌రెడ్డి, మజార్ మొయినుద్దీన్, నకిరేకంటి సైదులు, కూన్‌రెడ్డి కృష్ణారెడ్డి, పాంపాటి శ్రీనివాస్, మట్టారెడ్డి, బాబుద్దీన్, రమణయ్య, సత్యనారాయణరెడ్డి, కోట నాగిరెడ్డి, రంజిత్, మందా సైదులురావుగౌతమ్, తక్కెళ్లపల్లి సైదులు, గడ్డం రమణయ్య, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, ముజ్జ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

**నిత్యవసర సరుకుల పంపిణీ:** ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పీఆర్‌టీయు టీఎస్ ఉపాధ్యాయ నాయకుడు మందా సైదులురావుగౌతమ్ అధ్వర్యంలో నిరుపేద చర్మకారులకు నెలకు సరిపడ నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు.

# నేరాలు-దారుణాలు

## మానసిక, ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

నేరేడుచర్ల అక్టోబర్ 8 ప్రభాతవార్త



నేరేడుచర్ల పట్టణానికి చెందిన యడ్ల సైదులు (44) ఆర్థిక, మానసిక ఇబ్బందులు తాళలేక గృహంలోని ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి చెందినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ మంగళవారం తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని చింతబండలో నివాసముంటున్న యడ్ల సైదులు కుటుంబ నిర్వహణ, ఖర్చుల విషయంలో భార్య జానమ్మతో వివాదం జరగ్గా భార్య జానమ్మ ఈనెల 2న సమీపంలోని తన అన్న దాసరి సైదులు గృహానికి వెళ్లి నివాసం ఉంటుంది. భార్య విడిచి వెళ్లడం, ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా కృంగిపోయిన సైదులు ఈనెల 7న గృహంలోని ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా కుమారుడు ప్రవీణ్ చూసి కిందకు దించి కేకలు వేయగా స్థానికులు వచ్చి 108 వాహనంలో చికిత్స నిమిత్తం మిర్యాలగూడకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలపగా మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీకి తరలించినట్లు తెలిపారు. మంగళవారం పోస్టుమార్టం నిర్వహించి భార్య జానమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువ రైతు మృతి

మద్దిరాల, అక్టోబర్ 8 ప్రభాతవార్త:





విద్యుత్ షాక్‌తో యువరైతు మృతి చెందిన సంఘటన మంగళవారం మద్దిరాల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు, బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మద్దిరాల గ్రామానికి చెందిన భూతం వెంకన్న సుభద్ర దంపతుల మూడవ కుమారుడు భూత కృష్ణ(25) రోజు వారీగా తన వ్యవసాయ భూమిలో పనులకు వెళ్లేవాడు. వరి పొలం కోతకు రావడంతో పొలం అరిందో లేదో చూడడానికి వరాల మంచి వెళ్లగా విద్యుత్ స్తంభం నుండి మోటార్ దగ్గరకి వచ్చే వైరు అడ్డుగా వస్తుందని కుడిచేయితో తీయడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఇంత సేపు కనబడిన వ్యక్తి రెండు గంటలైనా కనపడకపోవడంతో అనుమానం వచ్చి పక్క రైతులు బాయి దగ్గరికి వెళ్లి చూడగా మృతి చెందిన ఉన్నాడు. పక్క రైతులు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాని పోస్టుమార్టం కోసం ఏరియా హాస్పిటల్ తరలించారు. మృతుని తండ్రి వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ మెతుకు వీరన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

పెన్‌పహాడ్,8అక్టోబర్,ప్రభాతవార్త:

అక్రమంగా తరలిస్తున్న ప్రజా పంపిణీ బియ్యాన్ని పట్టుకుని కేసు నమోదు చేసిన సంఘటన మండల పరిధిలోని నూర్జహాన్‌పేట గ్రామం వద్ద చోటు చేసుకుంది.ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు నూర్జహాన్ పేట గ్రామ శివారులు వాహన తనిఖీలు చేస్తుండగా, ఆటోలో చివ్వెంల మండలం ,రామ్‌కోటి తండాకు చెందిన ధారవత్ లింగ వరుసకుంట తండాకు చెందిన అతని బావమరిది అయిన బానోతు శ్రీనులు కలిసి 4.50 క్వింటాళ్ల పిడిఎస్ రైస్‌ను తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటిని నూకలుగా చేసి మిల్లుల్లో అమ్మడానికి తీసుకువెళుతుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది లింగరాజు, ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జైవీర్ జన్మదిన వేడుకలు

హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 8:



నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను హాలియా నిడమనూరు మిల్లర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భారీ గజమాలతో, శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. కార్యక్రమంలో జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, సెక్రటరీ పేలపూడి బాలకృష్ణ, ఉపాధ్యాక్షులు చేకూరి సూర్యనారాయణ, డైరెక్టర్లు వీరమళ్ల శ్రీను, యశ్వంత్, మిల్లర్లు చేకూరి వంశీకృష్ణ, కుక్కడపు రమేష్, కరుణాసాగర్, ముప్పారపు శేఖర్, సంతోష్, మలిగిరెడ్డి రామాంజిరెడ్డి, రమేష్, గౌరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్‌టీయు టీఎస్ రాష్ట్ర కార్యవర్గంలో అనుముల మండల ఉపాధ్యాయులు

హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 8:





ఎన్నికయ్యారు. ఈసందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా కొల్లు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎమ్.ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శిగా మహ్మద్ ముస్తాఫా, రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రటరీగా పెనుగొండ సుబ్బారావులు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని పీఆర్‌టీయు టీఎస్ అనుముల మండల శాఖ తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు.

## పంతంగి టోల్ ప్లాజా వద్ద 54 కిలోల గంజాయి పట్టివేత

చౌటుప్పల్, అక్టోబర్ 8 పభాతవార్త





చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌ప్లాజా వద్ద మంగళవారం ఉదయం సుమారు 54 కిలోల గంజాను పోలీసులు పట్టుకున్నారు. చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు భువనగిరి ఎస్ఓటి పోలీసు బృందంతో కలిసి చౌటుప్పల్ పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో మహారాష్ట్రకు చెందిన కారులో ప్రకాష్ జ్ఞానేశ్వర్ జాదవ్(24), నవనాథ్ బావన్ మోహితే(34), ధర్మా అశోబా తువార్(50) అనే ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కన్పించారు. వాహనాన్ని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా అందులో అక్రమంగా నిషేధిత 54 కిలోల గంజాను తరలిస్తున్నట్లు గుర్తించి వాహనాన్ని, వారి వద్ద 4 ఫోన్లు, కారును స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## మైనర్ బాలికపై లైంగికదాడి కేసులో నిందితుడు అరెస్టు

చండూరు,8అక్టోబర్,ప్రభాతవార్త:

చండూరు మండలంలోని ఓ గ్రామంలో మైనర్ బాలికపై లైంగిక దాడి ఘటనలో బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు సోమవారం రాత్రి చండూరు పిఎస్‌నందు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎన్.వెంకన్న తెలిపారు.ఈ ఘటనలో నిందితుడైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,ప్రకాశం జిల్లా,ఒంగోలు రూరల్,దేవారంపాడు గ్రామానికి చెందిన వాటుపల్లి బాబి(24) అనే వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు.

# ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ అమలు చేయాలి

**నడిగూడెం,అక్టోబర్08, ప్రభాతవార్త :**
ఈ నెల 9లోపే ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలు చేయాలని నేడు జరిగే నల్లజెండాల నిరసన విజయవంతం చేయాలని ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్‌కుమార్ మాదిగ అన్నారు. మంగళవారం నడిగూడెంలో జరిగిన అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండానే మాదిగలను మోసం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ నిలుపుదల చేయాలన్నారు. మూడు దశాబ్ధాల పాటు సుదీర్ఘ పోరాటం చేస్తే సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పుకు కట్టుబడి ఉన్నట్లు, ఉద్యోగ నోటిఫికేషన్‌లు, వర్గీకరణకు అనుగుణంగా ఉంటుందని, హామీ ఇచ్చి ప్రభుత్వం అమలు చేయలేదని అన్నారు. డీఎస్సీ ఫలితాలలో 11,062 ఉపాధ్యాయ నియామకాలలో వర్గీకరణకు అనుగుణంగా న్యాయమైన వాట 1200ల ఉద్యోగాలు మాదిగలు, ఉపకులాలకు రావాల్సి ఉండగా ... కేవలం 200ల మందికి మాత్రమే ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట



తప్పిందని అన్నారు. నేడు జిల్లా కేంద్రంలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద జరిగే నిరసన ర్యాలీలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల సభ్యులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 15న హైద్రాబాద్‌లో జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంశీ, విజయ్, నిఖిత్, రాహుల్, అవినాష్, శ్రీపతి, తదితరులు పాల్గొన్నారు.




## భక్తిశ్రద్ధలతో దేవీనవరాత్రుల వేడుకలు

**నడిగూడెం,అక్టోబర్08, ప్రభాతవార్త :**
దేవీనవరాత్రులలో భాగంగా 6వ రోజు దుర్గాదేవి శ్రీమహాలక్ష్మి దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. ప్రత్యేక పూజలను నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నులవిందుగా తిలకించారు. అన్నదానాలు చేపట్టారు. తీర్ధప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

## ముగిసిన సర్టిఫికేట్ల పరిశీలన

–స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యాత

**నడిగూడెం,అక్టోబర్08, ప్రభాతవార్త:** డీఎస్సీ 2024 అభ్యర్ధుల సర్టిఫికేట్ల పరిశీలన పూర్తి అయ్యింది. జిల్లాలో 386 ఉపాధ్యాయ ఖాళీ పోస్టులను భర్తీ చేయనున్నారు. మొత్తం ఖాళీల్లో 95 శాతం స్థానికులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. మిగిలిన 5 శాతం ఖాళీలను ఓపెన్ కేటగిరి అభ్యర్ధులతో భర్తీ చేయనున్నారు. డీఈవో కార్యాలయంలో ఈ నెల 2 నుంచి సర్టిఫికేట్ల పరిశీలన నిర్వహించారు. 5వ తేదీన వెరిఫికేషన్ ముగిసింది. 1:3 నిష్పత్తిలో 1,158 మంది అభ్యర్ధులు సర్టిఫికేట్ల పరిశీలనకు హాజరు కావాల్సి ఉండగా .. 871 మంది హాజరయ్యారు. మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేయనున్నారు. సర్టిఫికేట్లను పరిశీలించి విద్యాశాఖ డైరెక్టర్‌కు పంపించారు. అభ్యర్ధులు సాధించిన మెరిట్‌తో పాటు రోస్టర్ పాయింట్‌ల ఆధారంగా ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేస్తారు. వ్రాత పరీక్షకు 80 శాతం, టెట్‌కు 20 శాతం మార్కులను పరిగణలోకి తీసుకుంటారు. వ్యాయామ ఉపాధ్యాయులకు మాత్రం 100 శాతం మార్కులకు వ్రాత పరీక్ష ఆధారంగా తీసుకుంటారు. ఈ నెల 9న నియామక పత్రాలను ఎంపికైన అభ్యర్ధులకు అందజేయనున్నారు.

## ఎల్ ఆర్ ఎస్ ప్లాట్ల పరిశీలన

**చిలుకూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**



మండలంలో కవితా కాలేజ్ దగ్గరలో ఉన్న రియల్ ఎస్టేట్ దారుడు వనం సందీప్‌కు సంబందించిన లెవట్ వెంచర్‌ను ఆర్ఐ స్వెతా పంచాయితీ సెక్రెటరి శంరోద్దిన్‌లు మంగళవారం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎల్ ఆర్ ఎస్ ప్లాట్ల ఆన్‌లైన్ దరశాస్తు చేసుకున్న వెంచర్లకు ప్రస్తుత ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చేందుకు లెవట్లను క్రమబదీకరణలో రిజిష్టేషన్ చెసుకోవాలని పలు రకాల సూచనలను రియల్ ఎస్టేట్ దారులకు వివరించారు. అదే విదంగా మండలంలో ఉన్న ఎల్ ఆర్ ఎస్ ప్లాట్లను వెరిపికెషన్ చేశారు.

## శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

**చిలుకూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలోని కాలువ ఒడ్డున ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతివారం మాదిరిగానే మంగళవారం అన్నదానం నిర్వహించారు. శ్రీ వీరేపల్లి రాజేష్ దంపతులు దాతలు చే సుమారుగా ఐదు వందల మంది భక్తులకు ఆలయ నిర్వహకుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కొడారు వెంకటేశ్వర్లు, పొందూరి రమేష్,లక్ష్మన్, వీరబద్రం, బద్రయ్య, రెడ్డి, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## పత్తి పంటపై రైతులు అవగాహన

**మునగాల ప్రభాతవార్త:**



ప్రపంచ పత్తి దినోత్సవాన్ని పురస్కరించుకొని కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి ఆధ్వర్యంలో మాధవరం గ్రామంలో రైతులకు పత్తి పంటపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు సైన్స్ విద్యార్ధులు మాట్లాడుతూ.. విత్తనాలు పెట్టడం వలన కలిగే ప్రయోజనాలను ఆవశ్యకతను వివరించారు. పత్తి విత్తనాల యొక్క సాగుకు సంబంధించిన లాభాలను గ్రామీణ కృషి విజ్ఞాపన అనుభవాన్ని రైతులకు చైతన్యపరిచారు. ప్రతి రైతు తక్కువ పెట్టుబడుతూ అధిక దిగుబడి సాధించేందుకు మెలకువలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోమలిక పావని, వర్షిత, ప్రణతి, హఫ్సా ఉజైన్‌లతో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవులకు వెళ్తే సమాచారం ఇవ్వాలి

**మునగాల ప్రభాతవార్త:**
దసరా సెలవులకు ఊర్లకు వెళ్లే సమాచారం అందించాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామాల్లో చోరీలు తాళాలు వేసిన ఇండ్లలోనే పడుతున్నారని అన్నారు. ఇంటికి తాళాలు వేసి ఊర్లకు వెళుతున్న వ్యక్తులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించినట్లయితే పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. దసరా పండుగ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. చోరీలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తన వంతుగా కృషి చేయనున్నట్లు చెప్పారు.

## కాపుగల్లులో ఉచిత పశువైద్య శిబిరం

**కోదాడ ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో మంగళవారం పశు వైద్యశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రూ.50వేల మందులను దాతల సహకారంతో పాడి రైతులకు పంపిణీ చేశారు. జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. దాతలు సహకారంతో కార్యక్రమం నిర్వహించడం హర్షనీయమన్నారు. గేదెలకు లింగ నిర్ధారణ వీర్యం మార్కెట్లో రూ.670 ఉండగా ప్రభుత్వం కేవలం రూ.250కు మాత్రమే అందిస్తుందని, ఈ వీరయ్యం పశువులలో వాడి కృత్రిమ గర్భధారణ చేయడం వలన 90 శాతం ఆడ దూడలే పుడతాయన్నారు. ఒకవేళ రెండుసార్లు తర్వాత ఎద విఫలం అయితే రైతుకు రూ.500 ఇస్తారని, పశువులకు మగ దూడ జన్మించినట్టైతే రైతుకు రూ.500 వాపస్ ఇస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తొండపు సతీష్, ముత్తవరపు పాండురంగారావు, నంబూరు సూర్యం, ముత్తవరపు గిరి, కాసాని రామారావు, రేవూరి వెంకటాచారి, డాక్టర్ పెంటయ్య, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలు

**నడిగూడెం, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**



స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ చప్పట్లు కొడుతూ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ ఫణీశ్వర్, భరత్ రెడ్డి, విజయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రావెళ్ల నరసింహయ్య మృతి బాధాకరం

**కోదాడ ప్రభాతవార్త:**



పట్టణ ప్రముఖులు రావెళ్ల సీతారామయ్య సోదరుడు రావెళ్ల నరసింహయ్య మృతి బాధాకరమని మాజీ సర్పంచ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. మంగళవారం మేళ్లచెరువు మండల పరిధిలోని రేవూరు గ్రామంలో నరసింహాయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నరసింహయ్య అందరికీ ఆదర్శంగా ఉండేవాడని వారి మృతి చాలా బాధాకరం అన్నారు. సోదరుడు రావెళ్ల సీతారామయ్యతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అలంకరణ రూ, లక్ష యాబై వేలతో దుర్గామాత

**చిలుకూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**



మంలడలకేంద్రంలో జె,జె నగర్ కాలనీలో ఏర్పాట్ చేసిన శ్రీ దుర్గాదేవి శరన్ననవరాత్రోత్సవల సందర్భంగా మంగళవారం మహలక్ష్మదేవి అవతారంలో అమ్మవారిని కమిటీ ఆద్వర్యంలో ఐదు వందలు, రెండు వందల నోట్లతోదుర్గా మాతకు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెతవోలు గ్రామంలో దుర్గామాత మండపం వద్ద అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంపాటి రంజీత్ కుమార్, గజ్జి వీరబాబు తదితరులున్నారు.

## వరద బాధితుల సహాయ నిధికి రూ.70 వేలు అందజేత

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*



రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వరద బాధితుల సహాయార్థం సిఎం రిలీఫ్ ఫండ్ సహాయనిధికి తుంగతుర్తి నియోజకవర్గం లోని 7 పిఏసిఎస్సిలు పదివేల చొప్పున మొత్తం రూ.70 వేల చెక్కును తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్‌కు తిరుమలగిరి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. డిసిసిబి చైర్మెన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి ఆదేశానుసారం డిసిసిబి బ్యాంకుకు ఎమ్మెల్యే ద్వారా పంపించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి చైర్మెన్ గుడిపాటి సైదులు, నూతనకల్ చైర్మెన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి, జాజిరెడ్డిగూడెం చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, తిరుమలగిరి చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్, శాలిగౌరారం చైర్మెన్ తాళ్లూరి మురళి, మోత్కూర్ చైర్మెన్ పేలంపూడి వెంకటేశ్వర్లు, అడ్డగూడూరు చైర్మెన్ నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వీరేశంకు స్వాగతం పలికిన నాయకులు

*చిట్యాల, అక్టోబర్ 08, ప్రభాతవార్త:*



విదేశీ పర్యటన ముగించుకొని లండన్ నుండి వచ్చిన ఎమ్మెల్యే వేముల వీరేశంకు హైదరాబాద్‌లో శంషాబాద్ విమానాశ్రయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పార్టీ జిల్లా కార్యదర్శి పోకల దేవదాసు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్య యాదవ్, చిట్యాల కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కాటం వెంకన్న, బట్టు ఐలేస్, ఏర్పుల పరమేష్, మల్లెబోయిన మల్లేష్, జిట్ట బిక్షం, కుక్కల మోహన్, కొసం అశోక్, దేశపాక రాజేష్, సల్లరాజు తదితరులు ఉన్నారు.

## హర్యానాలో బిజెపి గెలుపు పట్ల బిజెపి శ్రేణుల హర్షం

*చౌటుప్పల్, అక్టోబర్ 8 పభాతవార్త*



హార్యానా రాష్ట్రంలో మంగళవారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల్లో ముచ్చటగా మూడో సారి బిజెపి ప్రభుత్వం ఘన విజయం సాధించడం, జమ్మూ కాశ్మీర్‌లో అత్యధిక స్థానాల్లో బిజెఇప గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి పట్టణ, మండల కమిటీల అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చిలుకని మల్లేశంల ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు భారీగా విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. జాతీయ రహదారిపై బస్టాండ్ వద్ద బాణా సంచాలు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి సీనియర్ నాయకులు రామనగోని శంకర్, దూడల భిక్షం, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఆలె నాగరాజు, బాతరాజు సత్యం, దాసోజు భిక్షమాచారి, ఊడుగు వెంకటేశం, కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ, ఉబ్బు భిక్షపతి, ఉప్పు ఆంజనేయులు, పాండు, గుర్రం రవీందర్, అమృతం దశరథ, కాయితి ముత్యాలు, పర్నె శ్రీనివాస్‌రెడ్డి, నల్ల శివప్రసాద్, చికూరి వెంకటేశం, రాజపేట వెంకటేశం, బండారు మహేందర్‌రెడ్డి, పోలోజు భాస్కర్‌చారి, పబ్బతి శేఖర్, బాతరాజు లింగస్వామి తదితరులున్నారు.

# కాజ్వే నిర్మించాలి

*నడిగూడెం,అక్టోబర్08, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన నడిగూడెం నుంచి కలుకోవ వెళ్ళాలంటే చెరువు అలుగు ద్వారా వెళ్ళాల్సి వస్తుంది. వర్షాలకు చెరువు నిండినప్పుడెల్లా రాకపోకలకు ఇబ్బందిగా మారింది. పలు వాహనాలు నీళ్ళల్లో దిగబడి చెడిపోతున్నాయి. కలుకోవ వెళ్ళేందుకు దగ్గర రహదారికావడంతో మండలంలోని ఎక్కువమంది ప్రజలు చెరువు అలుగు ద్వారానే వెళ్ళి వస్తుంటారు. కాజ్వేనిర్మించాలని యేండ్ల తరబడి అధికారులకు విన్నవించినప్పటికి ఫలితం లేకుండా పోతుంది. వర్షాకాలం వచ్చినప్పుడేల్లా రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. నిత్యం ఎంతోమంది కలుకోవ గ్రామం ద్వారా సూర్యాపేటకు వెళ్ళి వస్తుంటారు. వర్షాకాలంలో చెరువు అలుగు పోయడంతో చుట్టు తిరిగి మునగాల మీదుగా సూర్యాపేట వెళ్ళాల్సి వస్తుంది. అధికారులు స్పందించి ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే కాజ్వే నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

## నీట్‌ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ సాధించిన గణేష్

*రామన్నపేట, అక్టోబరు8 ప్రభాతవార్త*



ప్రభుత్వం ప్రకటించిన నీట్ ఫలితాల్లో మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన నక్కా గణేష్ ఉత్తమ ప్రతిభను కనబర్చి ర్యాంకును సాధించాడు. సంగారెడ్డిలోని ఎమ్మెన్నా ర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్స్ కాళాశాలలో ప్రభుత్వ సీటును సాధించాడు. సాధారణ నిరుపేద కుటుంబంలోనుండి వచ్చిన గణేష్ ప్ర జపాటవాలను ప్రదర్శించి తోటి విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలిచాడు. ఈ సందర్భంగా గణేష్ తల్లిదండ్రులైన నక్కా రామనర్సయ్య లక్ష్మమ్మలతో పాటు ఘనతను సాధించిన గణేష్‌ను గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు అభినదనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్కా యాదయ్య, నక్కా నరెందర్, నక్కా అంజయ్య, నక్కా ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ రామకృష్ణ

*నాగార్జునసాగర్ 08 ప్రభాతవార్త*



నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జైవీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ఆయన స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. నందికొండ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ (ఆర్కే) ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నందికొండ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఆదాసు నాగరాణి, ఎస్సీ నాయకులు విక్రం ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈర్ల రాంబాబు, కిషోర్, వెంకటేష్, శివ, గిరి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*నిడమనూరు, అక్టోబరు 08, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి జన్మదిన కేక్ కట్ చేసి తినిపించుకున్నారు. పేద ప్రజలకు పండ్లు, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంకతి సత్యం, కాంగ్రెస్ నాయకులు కుందూరు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ మెరుగు సరితా మధు, వెంకటేశ్వర్లు, దేవస్థానం చైర్మన్ మేరెడ్డి వెంకటరమణ, పోలె రవి, ఉన్నం చిన్న వీరయ్య, చరక శ్రీను, ఉన్నం శ్రీనివాస్‌రావు, లక్ష్మినారాయణ, మట్టారెడ్డి, ఎం. శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాత పూజల్లో ఏనుగుల రాకేష్‌రెడ్డి

*బీబీనగర్, అక్టోబర్ 8 పభాతవార్త*



దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గామాత పూజల్లో మంగళవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా రాఘవాపురం, కొండమడగు గ్రామాల్లో ఏర్పాటు చేసిన దూర్గమాత మండపాల్లో పూజలు నిర్వహించారు. కొండమడుగు గ్రామంలో పొడిశెట్టి చంద్రశేఖర్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పింగల్ అన్న సేవాదళ్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్‌గౌడ్, పాదం వినయ్, ఉత్సవ కమిటీ సభ్యులు ఆవుల శ్రీను, తుమ్మల నర్సింహారెడ్డి, పొట్ట నవీన్, రొడ్డ శ్రీనివాస్, శివకుమార్, కాసుల అజయ్, ఎరుకల రవి, దేశం శ్రీకాంత్, బత్తుల శ్రీనివాస్, మున్నా, కడెం అనిల్‌కుమార్, శ్రీకాంత్, భువనగిరి భరత్, రంగా సాయికుమార్, ఉప్పల కృష్ణ, పొడిశెట్టి గోపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు

*చౌటుప్పల్, అక్టోబర్ 8 పభాతవార్త*



చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో దుర్గాదేవి నవరాత్రోత్సవాల సందర్భంగా మంగళవారం మహిళా భక్తులతో కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు సుర్కంటి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానంను ఏర్పాటు చేయగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్‌లు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మొక్కను నాటారు. కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ కొరగోని లింగస్వామి, ఆలయ ప్రధాన కార్యదర్శి పాశం సంజయ్‌బాబు, బడుగు మాణిక్యం, సుర్కంటి కనకారెడ్డి, కానుగు శేఖర్, ఉష్కాగుల రమేష్‌గౌడ్, చింతల సుధాకర్‌రెడ్డి, పాలగుడు వెంకటేశం, పిల్లలమర్రి మధుసూదన్, గంగారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గట్టు పవన్, అనురాధ, రాంరెడ్డి, ఉయ్యాల పల్లవి, సిల్వేరు శ్రీశైలం, మునుకుంట్ల జంగయ్య, రాంప్రసాద్ పాల్గొన్నారు.

## గాంధీ పార్కు దుర్గాదేవి వద్ద అన్నదానం

*చౌటుప్పల్, అక్టోబర్ 8 పభాతవార్త*



చౌటుప్పల్ పట్టణంలోని గాంధీ పార్కులో శ్రీ దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత మంగళవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనతంరం భక్తులకు డా॥శ్వేతా ప్రియాంక-సుదీర్‌ల సౌజన్యంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యర్క్రమంలో ఈ కార్యరకమాల్లో దుర్గా ఉత్సవ కమిటీ అధ్యక్షులు ముత్యాల హన్మంతారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, శివాజీ యూత్ అధ్యక్షులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్, బొడిగె బాలక్రిష్ణ, బొబ్బిళ్ల మురళి, ముత్యాల భూపాల్‌రెడ్డి, ఢిల్లీ శంకర్‌రెడ్డి, మొగుదాల రమేష్‌గౌడ్, బత్తుల విప్లవ్‌కుమార్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, అన్నెమోని గోవిందరాజు, రవ్వ విజయ్‌కుమార్, సందగల్ల నాగరాజు, రాజేందర్, ఆనంద్, అశ్విన్‌కుమార్, మణి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, జక్కర్తి శేఖర్ తదితరులున్నారు.

# కొత్త రేషన్‌కార్డులు,పెన్షన్స్ అర్హులందరికీ ఇవ్వాలి

..వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య



**చండూరు(గట్టుప్పల,8అక్టోబర్,ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్‌కార్డులు, పెన్షన్స్, సంక్షేమ పథకాలు అందేవిదంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య కోరారు.మంగళవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని వ్యవసాయ కార్మిక కుంటుంబాలకు య12వేల రూపాయలు, ప్రతి మహిళకు 2500 చొప్పున ఆర్థిక సాయం ఇస్తామని చెప్పి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నేటికీ ఇవ్వలేదని అన్నారు.ఎన్నికలముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కొత్త రేషన్ కార్డులు,వృద్ధాప్య పెన్షన్,వితంతువులు,ఒంటరి మహిళలకు 4వేలు,వికలాంగులకు 6వేల రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వలేదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 60శాతం మందికి రుణమాఫీ అందలేదని,వెంటనే రైతులందరికీ 2లక్షలలోపు రుణమాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గట్టుప్పల్ గ్రామంలో మురికి కాలువలు, డ్రైనేజీ రోడ్లు,అనేక మౌలిక వసతులపై ప్రజా సమస్యలను పరిష్కరించేవిదంగా ప్రభుత్వం చొరవ చూపాలని 9వ శాఖ మహాసభలో తీర్మానంచేశారని తెలిపారు.కేంద్రప్రభుత్వం రైతులు పండించిన పంటకు పెట్టుబడి మీద 50శాతం మద్దతు ధరల చట్టం చేస్తామని మూడు నాలుగు సంవత్సరాలనుండి రైతాంగాన్ని మోసం చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను ఆమోదించాలని, పర్యావరణ, అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని,ప్రాజెక్టులకు అవసమయ్యే నిధులు ప్రభుత్వం కేటాయించాలని అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం,సిపిఎం గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం,ప్రజా సంఘాల నాయకులు కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం,పెద్దగోని నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో భావితరాలకు బాసట హైడ్రా

....కురుపాటి గణేష్



**చండూరు,8అక్టోబర్,ప్రభాతవార్త:** తెలంగాణలో భావితరాలకు బాసటగా రానున్న రోజుల్లో హైడ్రా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ నల్లగొండ జిల్లా వైస్ చైర్మన్ కురుపాటి గణేష్ అన్నారు.చండూరు మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ నాయకుల మాటలు ప్రజలు నమ్మవద్దన్నారు.భవితకు కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ ఇస్తుందని తెలిపారు.ప్రతి సంవత్సరం ప్రకృతి వైపరీత్యాలవల్ల వేలకోట్ల నష్టం ఏర్పడుతుందని, దీనికోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహాయక చర్యలకోసం వేలకోట్లు ఇచ్చి సహాయం అందిస్తుందని ,దీనివల్ల ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని అన్నారు.ప్రకృతి వైపరీత్యాలకు కారణం చెరువులు ,కుంటలను ఆక్రమించుకుని అనేక నిర్మాణాలు చేపట్టడమేనని ,దీన్ని నిర్మూలించడానికి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రా ద్వారా ఉమ్మడి ఆస్తులైన చెరువులు, కుంటలను భవిష్యత్తు తరాలకు అందించాలనే లక్ష్యంతో ప్రకృతి వైపరీత్యాలను నిర్మూలించాలనే కాంక్షతో ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా ముందు కెళుతున్నారని అన్నారు. పటిష్ట మైన ఆలోచనా విధానంతో వెళుతూ రేవంత్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని కోరకుంటున్నారని అన్నారు.ప్రతిపక్ష పార్టీల నాయకులు గోరంతలు కొండంతలు చేయవద్దని,ఈ విషయంపై ప్రజలు,మేధావులు,విద్యార్థి సంఘాలు ఆలోచించాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన అన్నారు.

# అమ్మవారి సన్నిధిలో గాజుల తాంబూలం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త*





సౌభాగ్యాలకు చిహ్నాలుగా భావించే బొట్టు, కుంకుమ, గాజులను విరివిగా ధరించడం జగన్మాతైన అమ్మవారికి ఎంతో ప్రీతికరం.అటువంటి బొట్టు తాంబూలాలతో పాటు అమ్మవారికి అలంకరించిన గాజులను పట్టణ మహిళలకు అందజేశారు బండారు రాజ్యలక్ష్మి రాంబాబు దంపతులు.శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆర్యవైశ్య మహిళలు ఎంతో వినూత్నంగా వివిధ రకాల అలంకారాలు, హారతులతో నిత్యం అమ్మవారిని కొలుచుకుంటున్నారు. ప్రతి రోజు అమ్మవారి అలంకారాలను కూడా ప్రత్యేకంగా తీర్చిదిద్ది అందుకు తగిన విధంగా మంగళహారతులను కూడా సమర్పిస్తున్నారు మహిళలు.కార్యక్రమాలలో భాగంగా సోమవారం అమ్మవారిని గాజులతో అలంకరించి పూజించారు.మంగళవారం అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చనల అనంతరం అమ్మవారికి అలంకరించిన గాజులను సుమారు 150 మంది మహిళలకు తాంబూలంతో సహా అందజేసి అందరి ఆశీర్వాదాలను పొందారు.ఇటువంటి కార్యక్రమాలను చేపట్టడం ఎంతో ఆనందదాయకంగా ఉందని, దాన ధర్మాలకు,సేవా కార్యక్రమాలకు ఎల్లవేళలా ముందుండే ఆర్యవైశ్యులు చేపట్టె కార్యక్రమాలు అందరికీ ఆదర్శవంతంగా ఉంటాయని, ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు మరింతగా ముందు కు రావాలని కోరుతున్నామని ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షురాలు కర్నాటి రమాదేవి మరియు ఆర్యవైశ్య మహిళలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భవాని మాలాధరులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారిని స్థుతించారు.

# మహాలక్ష్మి సన్నిధిలో కుంకుమార్చనలు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని వాసవీ భవన్‌లో మండల ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను అమితమైన భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు.ప్రతి రోజు అమ్మవారి అలంకారాలకు అనుగుణంగా వివిధ రకాల హారుతుల ఇచ్చి ఎంతో ఘనంగా ఉత్సవాలలో పాల్గొంటున్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారు మహాలక్ష్మి రూపంలో దర్శనమిచ్చారు.అమ్మవారి సన్నిధిలో ఉదయం ప్రత్యేక పూజార్చనల అనంతరం ఆర్య వైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన చేశారు.దేవీ అష్టోత్తరాలు, శతనామావళి, సహస్రనామాలతో పాటు పారాయణాలు, భజనలు, మంగళహారతులు మగువలు మధురంగా ఆలపించి అమ్మవారిని కొలుచుకున్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను, అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో అర్చకులు, కమిటి సభ్యులు, నిర్వాహకులు,గ్రామ ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మునుగోడు వార్త

# కంపచెట్ల తొలగింపుపై అభినందించిన గ్రామస్తులు

*మర్రిగూడ,8అక్టోబర్,ప్రభాతవార్త:*



మర్రిగూడ మండలంలో రాజపేట తండా గ్రామపంచాయతీ ఆనుకుని చర్లగూడెం ప్రాజెక్టు ముంపు గ్రామాలైన చర్లగూడెం,వెంకేపల్లి,వెంకేపల్లి తండా మీదుగా కుదాబక్షుపల్లి గ్రామం వరకు ఉన్న రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లతో మూసుకుపోయింది.ఈ రోడ్డుపై ప్రయాణం ఆయా గ్రామాల ప్రజలకు ప్రమాదకరంగా ఉన్నది.గతంలో పలు ప్రమాదాలు సైతం చోటు చేసుకున్నాయి.ఈ సంఘటనలో స్పందించిన నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఎమ్మెల్యే సహకారంతో ఆయన సూచనల మేరకు రవీందర్‌రావు జెసిబి సహాయంతో మంగళవారం సుమారు 5 కిలోమీటర్లదూరం మేరకు చెట్లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు.దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి,వెన్నమనేని రవీందర్‌రావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి,అభినందనలు తెలిపారు.

# టిబి నిర్మూలదిశగా వైద్యశిభిరాలు

..డాక్టర్ తరుణ్



**నాంపల్లి,8అక్టోబర్,ప్రభాతవార్త:**నాంపల్లి మండల పరిధిలోని లక్ష్మణాపురం ప్రాజెక్టు ఏరియా ప్రాథమిక వైద్య కేంద్రం నాంపల్లి ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 125మందికి పైగా రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా నాంపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ తరుణ్ మాట్లాడుతూ లక్ష్మణాపురం ప్రాజెక్టు ఏరియాలో టిబి కేసులు వచ్చే అవకాశం ఉండటంతో వైద్య శిభిరం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల వైద్యాధికారులు డాక్టర్ ఇజరాత్, డాక్టర్ తరుణ్,ఎంఎల్‌హెచ్‌పి కళ్యాని, సూపర్వైజం సిబ్బంది, వైద్య సిబ్బంది,హెల్త్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# సాయమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం



**నార్కట్‌పల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త** మండలంలోని యల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన మేడిసున్నం సాయమ్మ అనారోగ్యంతో ఇటీవలి మృతి చెందారు.ఆమె మృతి పట్ల సంతాపం తెలుపుతూ మంగళవారం గ్రామానికి చెందిన నాయకులు కల్లూరి శ్రీను ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కార్యక్రమంలో కత్తుల భిక్షం, మేడి భిక్షం, మేడి శంకర్, గుండు శంకర్, మేడి బాలకృష్ణ, మేడి శివ, మేడి కిరణ్, ఇంద్రకంటి శంకర్, చిక్కుల చందు, వీరమల్ల శివకుమార్, గంగాదేవి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**

మండలంలో పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి పేదలకు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన సిపిఎం గ్రామశాఖ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. చిట్యాల, గుండ్రాంపల్లి గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణం అసంపూర్తిగా ఉండటమే కాకుండా వట్టిమర్తిలో ఎక్కడిపనులు అక్కడే నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఇండ్ల నిర్మాణానికి తగిన నిధులు కేటాయించకుండా పనులు నిలిచిపోవడంతో పేద కుటుంబాలకు చెందిన వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇళ్ళతో పాటు చిట్యాల, నేరడ, చిన్నకాపర్తి, ఉరుమడ్ల గ్రామాల్లో పేదల ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమికి పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గుండ్రాంపల్లి జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న డ్రైనేజీ నిర్మాణం పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని



అన్నారు. అనంతరం గ్రామశాఖ కార్యదర్శిగా కత్తుల యాదయ్య, సహాయ కార్యదర్శిగా రత్నం యాదయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఎం సీనియర్ నాయకులు ఎండి జహంగీర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యుడు అవిశెట్టి శంకరయ్య, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు కత్తుల లింగస్వామి, పిన్నింటి నారాయణరెడ్డి, రెడపాక మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివో కార్యాలయంలో ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశం

**కేతేపల్లి, అక్టోబర్ 08,ప్రభాతవార్త:**



వానాకాలం 2024 ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశం కేతేపల్లి ఎంపిడివో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వానాకాలం 2024 ధాన్యం కొనుగోలుకు సంబంధించి మండల స్థాయి సమావేశం మండల ప్రత్యేక అధికారి శ్రీ హరీష్, డిఎం సివిల్ సప్లై నల్లగొండ అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ సమావేశంలో ఎంఎస్ఓ ఈ వానాకాలం కేతేపల్లి మండలంలో ఐకెపి, పిఏసిఎస్ డిసిఎంఎస్‌ల ద్వారా 12 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయడం జరుగుతుంది. ఈ కేంద్రాల ద్వారా సుమారు 4లక్షల 40వేల క్వింటాలు దొడ్డు ధాన్యం, 50వేల క్వింటాలు సన్న ధాన్యం, గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు రూ. 2320, ఎంఎస్‌పితో కొనుటకు ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500బోనస్ ఇవ్వటం జరుగుతుంది. ఈ సమావేవంలో అందరు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఖచ్చితంగా నాణ్యమైన ధాన్యాన్ని ప్రభుత్వం మార్గదర్శకాలకు లోబడి కొనుగోలు చేయవలసినదిగా ఆదేశించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఓ హరీష్, ఎమ్మార్వో మధుసూదన్‌రెడ్డి, ఎంపిడివో బి. శ్రీనివాస్‌రావు, ఎంఏఓ పురుషోత్తం, ఎంపివో నాగలక్ష్మి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగేశ్వర్‌రావు, పిఏసిఎస్ సిఈఓ నర్సయ్య, ఏపిఎం యాదమ్మ, ఏఈఓ నాగరాజు, బాలరాజు మరియు ఇతర ఐకెపి, పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సిలువేరు

**చిట్యాల, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**



చిట్యాల పట్టణానికి చెందిన సిలివేరు వెంకటేశ్వర్లను అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వెంకటేశ్వర్లు గత కొన్ని సంవత్సరాల నుండి కోదాడ కోర్టులో అడ్వకేట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. విద్యాభ్యాసం 10వ తరగతి వరకు చిట్యాల ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్ ప్రభుత్వ కళాశాల రామన్నపేటలో, డిగ్రీ అంబేద్కర్ కళాశాల హైదరాబాద్, 1992లో ఎల్ఎల్‌బి పూర్తి చేశారు. కోదాడ కోర్టులో అడ్వకేట్‌గా ప్రాక్టీస్ చేస్తున్నారు. కాగా నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన మాట్లాడుతూ తన నియామ కానికి సహకరించిన రాష్ట్ర మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. నేడు కోర్టులో విధుల్లో చేరు తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితులు, పురప్రముఖులు ఆయనను అభినందించారు.

## పార్టీ ప్రమాదచెక్కు అందజేత

**రామన్నపేట, అక్టోబరు8 ప్రభాతవార్త**



మండలంలోని కొమ్మాయగూడెం గ్రామానికి చెందిన బోయపల్లి యాదయ్య ఇటీవల అకాలంగా మరణం చెందగా అతనికి టిఆరెస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో బాదిత కుటుంబానికి మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును నకిరెకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మంగళవారం వారి క్యాంపు కార్యాలయలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో బుర్ర శ్రీశైలం, పోశబోయిన మల్లేశం, బాలగోని నర్సింహ, మోటె నరేష్, ఆవుల శ్రీధర్ గుజ్జల సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## పిఆర్‌టియు రాష్ట్ర కార్యవర్గం ఎంపిక

**చిట్యాల, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**




పిఆర్‌టియు రాష్ట్ర కార్యవర్గాన్ని సంఘం 35వ కౌన్సిల్ సమావేశంలో ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యవర్గంలో మండలానికి చెందిన వివిధ పాఠశాల ఉపాధ్యాయులు ఎన్నికయ్యారు. రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులుగా చిట్యాల ప్రాథమిక పాఠశాలకు చెందిన బాదం భిక్షపతి, జెడ్పిహెచ్ఎస్ పెద్దకాపర్తి చెందిన బచ్చు సుఖేందర్‌రెడ్డి, జెడ్పి ఉన్నత పాఠశాల పెద్దకాపర్తి పల్‌రెడ్డి యుగంధర్ రెడ్డి, ఏపూర్ పాఠశాల చంద్రారెడ్డి ఉరుమడ్ల గ్రామానికి చెందిన సోమగాని సైదులు, ఎల్లికట్టె పాఠశాలకు చెందిన పెద్దిరెడ్డి కృష్ణారెడ్డిలు ఎన్నిక కాగా, రాష్ట్ర కార్యదర్శిగా ఏ. వెంకట్‌రెడ్డి, వెలిమినేడు జెడ్పి ఉన్నత పాఠశాల చెందిన ధారా గోవర్ధన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశాలకు సంఘం చిట్యాల మండల శాఖ అధ్యక్షుడు కంచరకుంట్ల సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షుడు పానుగంటి వెంకట్రావు, జిల్లా ఉపాధ్యక్షులు రెబల్లే శరత్, జిల్లా కార్యదర్శి మిద్దెల శ్రీధర్, అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## శ్రీ మహాలక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

**చిట్యాల, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**



స్థానిక కనకదుర్గ దేవాలయంలో దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారు మంగళవారం శ్రీ మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రుల్లో భాగంగా నిత్య కుంకుమార్చనలు నిర్వహించారు. అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, డైరక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి, గంజి వెంకటేశం, వరకాంతం నర్సిరెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, సహాయ అర్చకులు గోవిందు మిశ్రా, శుభం మిశ్రా తదితరులున్నారు.




## విదేశీ పర్యటన ముగించుకోని వచ్చిన ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన ఎంపిడిఓ

**నకిరేకల్ 08 ప్రభాతవార్త**



విదేశీ పర్యటన దిగ్విజయంగా ముగించుకోని నేడు నకిరేకల్ పట్టణానికి విచ్చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను మర్యాదపూర్వకంగా కలిసిన నకిరేకల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్, డిఆర్డిఏ డిపిఎం మోహన్‌రెడ్డి, కొండ మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన ఎమ్మెల్యే వేములకు ఘన స్వాగతం

**చిట్యాల రూరల్, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**



విదేశీ పర్యటన ముగించుకొని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం తెల్లవారుజామున శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. గతనెల 28 నుండి సుమారు 10 రోజులు లండన్ పర్యటనను విజయవంతంగా ముగించుకొని వచ్చిన ఎమ్మెల్యే వేములకు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ సింగిల్‌విండో చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి, జిల్లా నాయకుడు ఆవుల యాదయ్య, ఏఎంసి మాజీ డైరక్టర్ కొండె శ్రీశైలం, నాయకులు తెల్సూరి సైదులు, సాగర్ల నాగరాజు, జిల్లా నర్సింహలతో పాటు చిట్యాల మండలానికి చెందిన పలువురు పార్టీనేతల, కార్యకర్తలు ఎమ్మెల్యేను కలిసి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు.

## బతుకమ్మ సంబరాలను నిర్వహించిన అంగన్‌వాడీ మహిళలు

**రామన్నపేట, అక్టోబరు8 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సి.డి.పి.వో వెంకటరమణ ఆద్వర్యంలో మంగళవారం మహిళలు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సి.డి.పి.వో మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలు తెలంగాణ ఆడపడుచుల పర్వదినమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.సి.డి.పి.వో సైరా మీజా, సూపర్వైజర్ హేమలత, బాలమణి, సూర్యకళ, నిర్మల, ధనమ్మ, శ్రీదేవి, సువర్ణ, పారిజాత, మేడి లలిత, ప్రన సువర్ణ, వసంత, శోభ, కవిత పాల్గొన్నారు.



# శరన్నవరాత్రి మహోత్సవాల్లో కుంకుమ పూజలు

## - శ్రీమహాలక్ష్మిదేవిగా అమ్మవారి దర్శనం

*నేరేడుచర్ల అక్టోబర్ 8 ప్రభాతవార్త*





దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు నేరేడుచర్ల పట్టణంలో 6వ రోజు మంగళవారం వైభవంగా కొనసాగుతున్నాయి. రోజుకొక ప్రత్యేక అలంకరణలో సాక్షాత్కరిస్తున్న అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులు తీరడంతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి. శ్రీవిజయదుర్గ ఆలయంలో మోలుగు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో సాంప్రదాయ సిద్ధంగా వేద మం త్రాలతో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. కుంకుమ పూజలో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొనగా ఆలయం భక్తులతో కోలాహలంగా కనిపించింది. అమ్మవారిని మహాలక్ష్మిగా అలంకరించారు. శివాలయంలో కొలువై ఉన్న అమ్మవార్లను ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాదశర్మ శ్రీమహాలక్ష్మిదేవిగా అలంకరించారు. ప్రత్యేక పూజా కార్య క్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దేవీ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా స్థానికప్రధాన వీధులు పూజా సామాగ్రి విక్రయ దుకాణాలు, ఆలయాలు భక్తులతో సందడి వాతావరణం నెలకొంది. ఆలయాల్లో ఉదయం, సాయంత్రం పూజా కార్య క్రమాల్లో భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొంటున్నారు. ఆయా ఆలయ కమిటి చైర్మన్లు కొణతం దిరెడ్డి, రాచకొండ రామకోటేశ్వరరావు, అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగండ్ల శ్రీధర్, కోశాధికారి రాచకొండ రామ్మోహన్‌రావు, ఉపాధ్యక్షులు కర్రి వెంకటసూర్యనారాయణ, కొణతం కృష్ణారెడ్డి, సభ్యులు కృష్ణా రెడ్డి, గణేష్‌రెడ్డి, రాము, రాంరెడ్డి, సురేష్ తదితరులు భక్తుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# అందరి సహకారంతో తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి, మంత్రుల సహకారంతో వెనకబడిన తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. మంగళవారం మండలంలోని తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలవగానే 13 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు వేయించాలచి చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గం అత్యంత వెనకబడిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వెలుగుపల్లిలో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించామని త్వరలో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అలాగే తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తామని వీటి ఏర్పాటుతో ఈ ప్రాంతంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య కేజీ టు పిజి వరకు అందుతుందని ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటుతో ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని చెప్పారు. ఎస్సారెస్పీ రెండవ దశ కాలువ ద్వారా నీటిని విడుదల చేశామని తాటిపాముల, తిరుమలగిరి, తొండ, నందాపురం, అనంతారం గ్రామాలకు దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెన్నూర్ రిజర్వాయర్‌కు నీటిని రప్పించి రైతులకు సాగునీరు అందిస్తామని చెప్పారు. రుద్రమదేవి చెరువును రిజర్వాయర్‌ను చేసి 40 వేల ఎకరాల రైతుల భూములకు సాగునీరు అందిస్తామని చెప్పారు. తిరుమలగిరి మున్సిపాలిటీకి 10 కోట్లు మంజూరు చేశానని వాటి ద్వారా పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై.నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, పట్టణశాఖ అధ్యక్షులు పేరాల వీరేష్, పిఏసిఎస్ చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్, ప్రియలత రాముగౌడ్, కందుకూరి లక్ష్మయ్య, జమ్మిలాల్, తొండ మాజీ సర్పంచ్ శాతవాహనరావు, రామాంజనేయులు, సుధాకర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

## కాంగ్రెస్ ఎన్నికలముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి మల్లు నాగార్జునరెడ్డి

*మోతె,8అక్టోబర్,ప్రభాతవార్త:*




కేంద్రప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ పేదలను విస్మరిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి విమర్శించారు.మంగళవారం మండలంలోని రావిగూడెం గ్రామంలో మండల కమిటీ సభ్యులు కొండ రాములు,బానోతు లచ్చిరాం,షేక్ జహీనాబీ అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ మోతె మండల 8వ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ,రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి,కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైన నిర్ణయా లు చేస్తూ పేదలను విస్మరిస్తున్నాయని విమరి ్శంచారు. ెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రస్టుపట్టిస్తున్నాయని అన్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమలులో అలసత్వాన్ని ప్రదర్శిస్తుందని అనా ్నరు.ఇందిరమ్మఇండ్లు,విద్య ఉద్యోగ నియామకాలు తదిత ఏఒక్క హామీ అమలు చేయలేదన్నారు.ఈ మహాసభ ప్రారంభసూచికగా సిపిఎం పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు కొండ రాములు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా 3సంవత్సరాల కాలంలో పార్టీ నిర్వహించిన ప్రజా పోరాట నివేదికను సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి ప్రవేశపెట్టారు.ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు,మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, జిల్లా కమిటి సభ్యులు దేవరం వెంకటరెడ్డి,మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు గంటగాని ఏసు,కిన్నెర పోతయ్య, కాంపాటి శ్రీను, కక్కిరేణి సత్యనారాయణ, నాగం మల్లయ్య,చర్లపల్లి మల్లయ్య,సోమగాని మల్లయ్య, కొండ భాస్కర్, బూడిద లింగయ్య,పిడమర్తి అశోక్, జంపాల స్వరాజ్యం, రెడ్డిమల్ల ఇందిర,ఎర్రబోయిన మల్సూర్,దోసపాటి శ్రీనివాస్,కోడి లింగారెడ్డి,గడ్డం మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# యువకులు క్రీడల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్



*మిర్యాలగూడ, అక్టోబర్ 8 ప్రభాతవార్త*

యువకులు క్రీడల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌కళాశాలమైదానంలో బిఎల్అర్ బ్రదర్స్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నేటి సమాజంలో క్రీడలు అంతరించిపోతున్నాయని, క్రీడలతో శారీరక నైపుణ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంచే క్రీడలను యువకులకు నేర్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దీరావత్ స్కైలాబ్‌నాయక్, యూత్ నాయకులు నాగునా యక్‌తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గాదేవి శరన్నవరాత్రులు

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



మున్సిపల్ పరిధిలోని ప్రకాష్ నగర్‌లో దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నవరాత్రుల అమ్మవారి ఈ సహస్ర దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. ఓల్డ్ సిటీ దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి మహిళలతో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం పురపాలక కేంద్రంలోని దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా మహాలింగాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్వదనాలు ఆవు పాలుతో స్వామివారికి అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సామూహిక హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. గౌరవ సభ్యులు బువ్వ గౌరవ అధ్యక్షులు సీత వెంకటేష్, గౌరవ సభ్యులు భోగా చంద్రశేఖర్, అధ్యక్షులు గుత్తికొండ మురళి, ఉపాధ్యక్షుల కేమ నరసింహ, ప్రేమ్ కుమార్, కార్యదర్శి దోర్నాల భావన రుషి, రాజ్ కుమార్, శ్రీనివాస్, సురేష్, విగ్నేష్, కేమ విష్ణు తదితరులు ఉన్నారు. రేవనపల్లి దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహానదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాతలుగా ఇరుగు మైపాల్, అంజలి, రావుల యాదగిరి, మంజుల, గడ్డం అశోక్ సబితా దంపతులు, ఆర్థిక సాయంతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా సందర్భంగా డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. రవణపల్లి దుర్గా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గోదాసు అనిల్, కప్పల భాస్కర్ గౌడ్, నోముల ఉపేందర్ రెడ్డి, రేగొండ సుదర్శన్, చంద్రశేఖర్, మైసగోని ప్రభు, బలం రామకృష్ణ, చందు, శ్రీకాంత్, అఖిల్, సన్నీ, యశ్వంత్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# 38 ఏళ్ల క్రితం భూమిని కొనుగోలు చేశాం

## తమకు న్యాయం చేయండంటూ సిపిని కలిసిన తూప్రాన్‌పేట గ్రామ రైతులు

**చౌటుప్పల్, అక్టోబర్ 8 పభాతవార్త** చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట గ్రామంలో తాము గత 38 ఏళ్ల క్రితం మాజీ ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి తండ్రి వద్ద నుంచి సర్వే నెం. 122లో రెండు ఎకరాల వ్యవసాయ కొనుగోలు చేశామని, నాటి నుంచి నేటి వరకు తాము ఖబ్జాలో ఉన్నా తమకు నిత్యం వేధింపులకు గురి స్తున్నారని ఆ గ్రామానికి చెందిన భూ బాదితులు వాపోయారు. మంగళవారం వారు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో తూప్రాన్‌పేటకు చెందిన నార్లకొండ మల్లయ్య, నార్లకొండ కిష్టయ్య, నార్లకొండ సత్తయ ్యలు విలేకర్లతో మాట్లాడుతూ తాము భూమి కొనుగోలు చేసిన సమయంలో రిజిస్ట్రేషన్ చేయాలని ఒత్తిడి చేసినా తమకు చేయలేదన్నారు. 2015లో గ్రామ పెద్ద మనుషుల సమయంలో పంచాయతీ ఏర్పాటు చేసి భూమి కొనుగోలు చేసిన రైతులకు భూమి ఖబ్జా ఇస్తూ వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలని తీర్మాణించారు. కానీ తిరిగి అధికారుల అండదండలతో తమను నిత్యం వేధింపులకు గురి చేస్తున్నారని వాపోయారు. తాము ఎన్ని ఫిర్యాదులు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని, తాము ఖబ్జాలో ఉన్న స్థలంలో ఉన్న కంటైనర్‌ను తొలగించే ప్రయత్నాం చేశారని, ఆగస్టు మాసంలో ఫిర్యాదు చేస్తే పోలీసులు కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్న తీరును తాము ఈ నెల 3న రాచకొండ సిపి సుదీర్‌బాబును కలిసి విన్నవించామన్నారు. సిపి సూచన మేరకు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చినట్లు వారు వివరించారు. తాము కొనుగోలు చేసిన భూమిని రిజిస్ట్రేషన్ చేయకుండా తమను మోసం చేసి అదే భూమిని రియల్టర్లకు విక్రయించారన్నారు. ప్రస్తుతం ఉన్న ఆర్ఐ రాంరెడ్డి తాము 38 ఏళ్లుగా ఖబ్జాలో ఉన్నామని పంచనామ నిర్వహించారని, అదే భూమిని తాడూరి వెంకట్‌రెడ్డి ప్రోద్భలంతో రియల్టర్లు ఖబ్జాలో ఉన్నట్లు మరో పంచనామ చేసి ఇచ్చారని



భూ బాదితులు ఆవేధన వ్యక్తం చేశారు. తమకు జరిగిన అన్యాయంపై సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిలను కలిసి విన్నవిస్తామన్నారు. ఈ విషయంపై తాడూరి వెంకట్‌రెడ్డిని వివరణ కోరగా తనను రాజకీయంగా దెబ్బతీయాలని ప్రయత్నం చేస్తున్నారని, గతంలో నాపై ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటి కేసు పెట్టారన్నారు. ఈ విషయంలో భువనగిరి కోర్టులో కేసు నడుస్తుందన్నారు. కోర్టు తీర్పును గౌరవిస్తానని మాజీ ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి వివరణ ఇచ్చారు.

## విధులు నిర్వహిస్తూ..సేవలు అందిస్తూ ఉద్యోగం సాధించిన నరేష్

*నకిరేకల్ 08 ప్రభాతవార్త*



నల్లగొండ జిల్లా నకిరేకల్‌కి చెందిన బ్రహ్మదేవర నరేష్ డిఎస్సీ 2024 ఫలితాల్లో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) ఉద్యోగం సాధించాడు. ప్రస్తుతం ఉపాధిహామీ పథకంలో కేతేపల్లి మండలంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ స్థాపించి గత ఆరు సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు అనాధ ఆశ్రమాలకు సహాయం అందించడం, రక్త దాతల్ని ప్రోత్సహించడం వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి ప్రతి నెల చిన్నారులకు వైద్య సహాయం అందించడం చేస్తున్నాడు. కరోనా క్లిష్ట సమయంలో ఎన్నో సేవలు అందించి అందరికి ఆప్తుడు అయ్యాడు. వీరి సేవలను గుర్తించి ఎన్నో అవార్డులు కూడా వరించాయి. తనతో పాటు కష్టపడిన ప్రతి ఒకరికి ఉద్యోగాలు రావాలని గత 615 రోజులుగా ఫ్రీ స్టడీ హాల్ ఏర్పాటు చేసి ఉచితంగా చదువుకునే వసతి కల్పించాడు. ఈ స్టడీ హాల్‌లో చదువుకున్న ఎందరో ఉద్యోగాలు సాధించారు. ఈరోజు వెలువడిన డిఎస్సీ ఫలితాల్లో నరేష్‌ని విజయం వరించింది. గతంలో ఉపాధ్యాయ కొలువుని తృటిలో కోల్పోయిన నరేష్ ఈసారి అంతే పట్టుదలతో చదివి విజయం సాధించాడు. పాఠశాల విద్యా శివరంజని స్కూల్‌లో ఇంటర్మీడియట్ కాకతీయ జూనియర్ కళాశాలలో డిగ్రీ అరుణోదయ కళాశాలల్లో డిఈడి నల్గొండ డైట్ కళాశాలలో పూర్తి చేశారు. ఇలాగే మరిన్ని సేవలు అందిస్తూ జూనియర్ లెక్చరర్ ప్రిపేర్ అవుతానని తెలిపారు. విధులు నిర్వహిస్తూ సేవలు అందిస్తూ ఉద్యోగం సాధించడంతో అందరికి స్ఫూర్తిగా నిలిచాడు. వీరిని అందరు ప్రశంసిస్తున్నారు.

## పోలీస్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**జిల్లా ప్రజలందరికి పోలీసు శాఖ తరఫున బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలను ఎస్పీ సతీమణి పూజతో కలిసి ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వివిధ రకాల పూలతో బతుకమ్మ ను అద్భుతంగా పేర్చి బతుకమ్మ పండుగను నిర్వహించుకోవడం సంతోష కరమన్నారు. పది రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించడం మహిళలకు ఎంతో అద్భుతమైన అనూభూతిని ఇస్తుందన్నారు. మహిళలంతా ఒకచోట చేరి బతుకమ్మ పండుగ ఉత్సహంగా జరుపుకోవడం వారిలో చైతన్యాన్ని పెంపొందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికి పోలీస్ శాఖ తరఫున బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములునాయక్, ఎస్బీ డిఎస్పీ రమేష్, నల్గొండ డిఎస్పీ శివరాంరెడ్డి, సైబర్ క్రైమ్ డిఎస్పీ లక్ష్మినారాయణ, ఏఓ శ్రీనివాస్, సిఐ రాజశేఖర్‌రెడ్డి, ఆర్ఐలు సురప్ప నాయుడు, సంతోష్, శ్రీనివాస్, నరేష్, మహిళ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డు డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్‌కు సన్మానం



**కొండమల్లేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** దేవరకొండ మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెద్దిశెట్టి సుధాకర్ నియమింపబడా డ్రు. సోమవారం నాడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మంగళవారం నాడు మండలానికి చెందిన పలువురు సన్మానం చేశారు. కాంగ్రెస్ పార్టీతో తనకు 40 సంవత్సరాల అనుబంధం ఉందని దాన్ని గుర్తించి పార్టీ తనకు మార్కెట్ డైరెక్టర్‌గా అవకాశమిచ్చిందని నాకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని పదవికి పూర్తి న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దిశెట్టి వసంత్ కుమార్, పన్నాల శ్రీనివాస్, జువ్వ వెంకటేశ్వర్ల, మంద శ్రీను, శివార్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఊరిలో నిత్యం అన్నదానాలే

*బీబీనగర్, అక్టోబర్ 8 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామంలో దసరా ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజు అన్నదానాలు నిర్వహిస్తున్నారు. గ్రామంలో దసరా ఉత్సవాల సందర్భంగా మూడు చోట్ల అమ్మవారి విగ్రహాలను ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ప్రతి రోజు పూజలతో పాటు అన్నదానాలు కూడా నిర్వహిస్తున్నారు. గ్రామంలోని గ్రామ పంచాయతీ వద్ద శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కమిటీ, శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి అసోసియేషన్, శ్రీ భవానీ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో దుర్గామాత మండపాలను ఏర్పాటు చేసి ఉత్సవ విగ్రహాలను ప్రతిష్టింపజేశారు. ప్రతి రోజు పూజల తర్వాత అన్నదానాలను నిర్వహిస్తున్నారు. గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన మండపం వద్ద ప్రతి రోజు మధ్యాహ్నం, సాయంత్రం అన్నదానాలు నిర్వహిస్తున్నారు. మిగతా రెండు చోట్ల మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సుమారు రెండు వేల జనాభా కలిగిన గ్రామంలో ప్రతి రోజు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడంతో ప్రజలు తమ ఇండ్లల్లో కొంత మంది మినహా ఎక్కువ శాతం వంటలను చేయడం మానేశారు. ఉదయం సాయంత్రం అన్నదానాలు నిర్వహించడంతో ఎక్కువ సంఖ్యలో అన్నదాన కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారు. దీంతో ఆ గ్రామంలో ప్రతి రోజు అన్నదాలు నిర్వహించడంతో గ్రామస్తులు అన్నదాన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. మండలంలో ఎక్కడ లేని విధంగా కేవలం రాయరావుపేట గ్రామంలో ప్రతి రోజు అన్నదాన కార్యర్కమాలు నిర్వర్తించడం ఇది ఆనవాయితీగా మారింది. దీనికి తోడు అన్నదాతలు ముందుకు వచ్చి ఉత్సవ కమిటీలకు సహకరించడంతో ప్రతి రోజు అన్నదాన కార్యక్రమాలను ఆయా ఉత్సవ కమిటీలు నిర్వహిస్తున్నాయి.

## కనకదుర్గామాతకు కన్నులవిందుగా అభిషేకములు



**నార్కట్‌పల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త** నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని దసరగుడి గద్దెపై నెలకొల్పబడిన శ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి మండపంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించబడుతున్నాయి. ఉత్సవాలలో బాగంగా మంగళవారం అమ్మ వారికి సహస్రకలశాభిషేకములను, ప్రత్యేక పూజలను నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ పూజా కార్యక్రమాలలో పాల్గొని అభిషేకములు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

**-శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



**నల్లగొండ, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌లో చికిత్స పొందిన 44మంది నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరు అయిన రూ.18,44,000 విలువ గల చెక్కులను మంగళవారం నల్లగొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని నిరుపేదలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు సహాయం అందుతుందని చెప్పారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఘన స్వాగతం

*నకిరేకల్ 08 ప్రభాతవార్త*



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గతవారం రోజులుగా విదేశీ పర్యటన ముగించుకోని నేడు స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా మంగళవారం నాడు శంషాబాద్ విమానశ్రయంలో స్వాగతం పలికిన బిజెఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు మరియు మున్సిపల్ చైర్మెన్ చెవుగోని రజిత శ్రీనివాస్‌గౌడ్, నియోజకవర్గ పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు.

# గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి వృదాను అరికట్టాలి

<u>మిర్యాలగూడ, అక్టోబర్ 8 ప్రభాతవార్త</u>

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు శుద్ధమైన మంచినీరు అందించేందుకు ఉద్దేశించినమిషన్‌భగీరథ, గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం పథకాల ద్వారా సరఫరా అయ్యే మంచినీటి వృదాను అరికట్టాలనిమిషన్‌భగీరథ (ఇంట్రా), మిషన్‌భగీరథ(గ్రిడ్) ఉపకార్యనిర్వాహక ఇంజనీర్లు ఎం.వెంకట్‌రెడ్డి, ఎండి అన్వర్‌లు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో గ్రామీణ మంచినీటి సరఫరా సహాయక ులు(వాటం ్మెన్స్)కు నిర్వహిస్తున్నరెండవ రోజు చేతిపంపు శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మంచినీట సరఫరాల్లో లోపాలు నివారించేందుకు లీకేజీలు అరికట్టడంతో పాటు, పైపులైన్ల మరమ్మతులపై అప్రమత్తంగా ఉండాలని, చేతిపంపుల, గేట్‌వాల్స్ మరమ్మతులతో పాటు నీటి నాణ్యత తదితర అంశాలపైశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో మంచినీటి సరఫరా సమస్య లేకుండా నిరంతరం పర్యవేక్షణచేస్తూ అవసరమైనచోట గేట్‌వాల్స్‌ను



ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషగిరిశర్మ, ఎఇలు ఉమామహేశ్వరి, మౌనిక, ఎండి సనాఅఫ్రీన్, డి.ఉషాశ్రీ, సాయికుమార్, జిల్లా హ్యాండ్‌పంపు శిక్షకులు జేరిపోతుల ప్రసాద్, సుక్యా, వెంకన్న, ల్యాబ్ సిబ్బంది జి.క్రాంతికుమార్, జి.మధు,బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ యూత్ అధ్వర్యంలో అర్థిక సహాయం

<u>వేములపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త</u>



వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన అంబేద్కర్ యూత్ సభ్యుడు వల్లపుదాస్ వంశీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మంగళవారం అంబేద్కర్ యూత్ అధ్వర్యంలో వంశీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరంఅయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి రూ.10వేల అర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అద్యక్షులురెమడాల సతీష్, ప్రధానకార్యదర్శి పరమేష్, జేరిపోతుల తిరుమలేష్, కమిటి సభ్యులు ప్రవీణ్, శ్రీను, రాజు, మిన్నయ్య, సైదులు, వెంకటేష్,స్టాలిన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రమకు విజయం దాసోహం





<u>మోతె,8అక్టోబర్,ప్రభాతవార్త:</u>

ఉపాద్యాయులు కావాలని కలలు కన్నారు. లక్ష్యం నిర్ధేశించుకుని కష్టపడి చదివారు. అనుకున్నది సాధించి మిగతావారికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు.ఇటీవల జరిగిన డీఎస్సీలో ప్రభుత్వ ఉపాద్యాయులుగా ఎంపికయ్యారు. మోతె గ్రామానికి చెందిన సామా నాగిరెడ్డి తెలుగు పండిట్‌గా, హుస్సేనాబాద్ గ్రామానికి చెందిన నిమ్మరబోయిన నవీన ఎస్జీటిగా ఎంపికయ్యారు.నాగిరెడ్డి 2010-11లో తెలుగు పండిట్ ట్రైనింగ్ పూర్తి చేశారు. వీరు లాల్‌బహదూర్ స్టేడియంలో ముఖ్యమంత్రి చేతులమీదుగా నియామక పత్రాలు తీసుకోనున్నారు. ప్రభుత్వ కొలువులు సాధించడంపట్ల వీరిని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు , స్నేహితులు,బంధువులు అభినందించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్

<u>తుర్కపల్లి ప్రభాతవార్త:</u>

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన బెజ్జనమైన చంద్రయ్య మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## యతినరసింగానంద్ సరస్వతిని కఠినంగా శిక్షించాలి

<u>మిర్యాలగూడ, అక్టోబర్ 8 ప్రభాతవార్త</u>



అంతిమ ప్రవక్తహజరత్ ముహమ్మద్(సల్లల్లాహుఅలైహివసల్లం)పై అనుచిత వ్యాఖ్యలు చేసిన యతినరసింగానంద్ సరస్వతిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మిర్యాలగూడలోని మంగళవారం జమైతే ఉల్మాయే హింద్ మిర్యాలగూడశాఖ అధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మిర్యాలగూడ మజ్జిద్ అరాఫత్‌నుండి జాతీయ పతాకాలు చేతబూని నిందితుడు యతినరసింగానంద్ సరస్వతిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని నినాదాలు చేస్తూ సాగర్‌రోడ్డు, రాజీవ్‌చౌక్, కలాల్‌వాడద్వారా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకున్నారు. అనంతరం సబ్ కలెక్టర్ నారాయణఅమిత్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఫ్తీ మొహమ్మద్ ఇమ్రాన్,ముఫ్తీ సలీం ఇస్హాక్, మౌలానా ఇద్రిస్, మిలాద్‌కమిటి అధ్యక్షుడు ఎంఎ సమీఖాద్రి, ఎఐఎంఐఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ ఫారూఖ్, కౌన్సిలర్లు ఎంఎ సలీంఖాద్రి,ఎండి జాని, నాయకులు షేక్ అజాహర్, అఫ్జల్, ఎండి షోయబ్, ఎండి గయాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టాలి

**జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్**

<u>త్రిపురారం,8అక్టోబర్,ప్రభాతవార్త:</u>



ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరి పంటలకు చీడ పీడల ద్వారా తెగుళ్లు సోకే అవకాశం ఉందని,వాటి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని .జిల్లా వ్యవసాయశాఖ అధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ అన్నారు.మంగళవారం మండలంలోని పాల్తీ తండాలో సాగు చేస్తున్న వరి పోలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన వరి పంటలకు సోకుతున్న తెగుళ్లు వాటి నివారణకు రైతులకు పలు సూచనలు చేశారు.ప్రస్తుతం మండలంలో ఆయకట్టు ఆయకట్టేతర ప్రాంతాలలో సాగవుతున్న సుమారు 28వేల ఎకరాలలో విత్తిన సన్నరకం ధాన్యంను ప్రభుత్వం అందించే ప్రోత్సాహకంతోపాటు ప్రభుత్వ నిబంధనలు పాటించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా క్వింటాకు రూ.500 బోనస్‌ను పొందాలన్నారు.రైతులు వ్యవసాయ పెట్టుబడులను తగ్గించడంతోపాటు భూసారానికి ,పర్యావరణానికి నష్టం కలిగించే విషతుల్యమైన పురుగుల మందులను విచక్షణారహితంగా వాడకుండా శాస్త్రవేత్తలు,వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలన్నారు.రైతులు సరైన నీటియాజమాన్య పద్ధతులను పాటించి యూరియా వినియోగాన్ని తగ్గించాలన్నారు.ఆయన వెంట మండల వ్యవసాయ అధికారిణి ఎం.పార్వతి చౌహాన్, వ్యవసాయ విస్తరణ అధికారి వి.నాగరాజు, రైతులు గణేష్, కృష్ణ,బాలు,లక్పతి ,తదితరులు ఉన్నారు.

# మిర్యాలగూడ వార్త

## మహాలక్ష్మి అవతారంలో పూజలు

<u>మిర్యాలగూడ, అక్టోబర్ 8 ప్రభాతవార్త</u>



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీలోమంగళవారం కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు అంబటి వెంకటకృష్ణ-ధనలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.మహాలక్ష్మి దేవి రూపంలో అమ్మవారిని అలంకరించి పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. కార్యదర్శి దోమలపెల్లి సైదులు-లక్ష్మి, సీనియర్ నాయకులు కోతి ఉపేందర్-వనజా, కంచరకుంట్ల రాంబాబు-మౌనిక, నవీన్-యమునా దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## పూర్తి సౌకర్యాలతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**-మిర్యాలగూడ ఏడిఏ దేవ్‌సింగ్**

<u>మిర్యాలగూడ, అక్టోబర్ 8 ప్రభాతవార్త</u>



పూర్తి సౌకర్యాలతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు భూక్యా దేవ్‌సింగ్‌నాయక్ అన్నారు.మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన కేంద్రం ఇంచార్జిలు అధికారుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కేంద్రాల వద్ద తాగునీరు వసతులు, మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రదేశాలలో టార్పలిన్లను, కాంటాలు అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ సౌకర్యంతో పాటు టాయిలెట్‌లు ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు సన్న రకం ధాన్యానికి రూ.2320 ధరతో పాటు తెలంగాణ ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు.రైతులు నిబంధనల మేరకు 17శాతం తేమ కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోకి తెచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషగిరిశర్మ, మండల వ్యవసాయాధికారి దీరావత్ సైదానాయక్, ఎంపిఓ మాతంగి రమేష్,ఎపిఎం కృష్ణమూర్తి, ఎఇఓలు షఫీ, రమేష్‌నాయక్, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**-రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి**

<u>మిర్యాలగూడ, అక్టోబర్ 8 ప్రభాతవార్త</u>



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగుత్తికొండ సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైద్రాబాద్ శామీర్‌పేటలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్‌సమావేశంలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు గ ుత్తికొండ సుదర్శన్‌రెడ్డిని పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్ యక్షుడ ుగాఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అయన మాటాడుతూ పిఆర్‌టియు సంఘం బలోపేతానికి, సమస్యల పరిష్కారానికి నిరంతరంపనిచేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు ఫనికుమార్, ప్రధానకార్యదర్శి మేకల జానారెడ్డి, మిర్యాలగూడ అర్బన్ అధ్యక్షుడుమునగాల రాంరెడ్డి, ప్రధానకార్యదర్శి అనుముల సైదిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీమహాలక్ష్మి దేవిగా దర్శనం

ప్రభాతవార్త, సూర్యాపేట :

దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా 6వ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో మంగళవారము శ్రీ సంతోషిమాత అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు భట్టారము వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణ చేయించిన భక్తులచే కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవాని దీక్ష మాల ధారణ స్వాములకు దుర్గా పూజలు నిర్వహించారు. సామూహిక లలితా సహస్రనామ పారాయణంతోపాటు చండీ హోమం, రుద్ర హోమం, బ్రాహ్మణ ముత్తైదువులకు సుహాసిని పూజ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశము గుప్తా బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, పబ్బా ప్రకాశ్, కక్కిరేణి పద్మ, నూక రవిశంకర్, సోమా శ్రీశైలం, శ్రీ



మహాలక్ష్మి దేవి అలంకరణ భక్తులు ప్రొద్దుటూరి నాగ ప్రసాద్, రాచర్ల వెంకటేశ్వర్లరావు, రాచర్ల కమలాకర్, నూనె ప్రభాకర్, మిర్యాల శివకుమార్, శ్రీకాకోల్లపు రంగయ్య, పబ్బా సంధ్య, యాద స్వప్న, కొల్లూరి రత్న మాల, మద్ది హైమావతి, వీరవెల్లి శిరీషలకు మారపు రాములు, ఒరుగంటి కనకరత్నం, ఒరుగంటి జగదీశ్వరి, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

## దుర్గామాతను దర్శించుకున్న ఎస్ఐ పెరిక రవీందర్

### మహాలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గామాత

పెన్‌పహాడ్,8అక్టోబర్,ప్రభాతవార్త:



దేవి నవరాత్రి ఉత్సవాలు మండల వ్యాప్తంగా భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా మండల కేంద్రంలోని బొడ్రాయి ఎదురుగా హనుమాన్ గుడి పక్కన ఏర్పాటు చేసిన దుర్గాదేవి మంగళవారం 6వ రోజు మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ పెరిక రవీందర్ ముఖ్య అతిథిగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు ,అర్చకులు ఎస్ఐకి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి లక్ష్మినారాయణచారి, నకిరేకంటి వెంకన్న,నెమ్మాని సందీప్,బాదె శ్రీనివాస్,నాగాచారి, సోము, చిన్న రాములు,లింగాల రాములు,శ్రీపాద వెంకట నరసింహాచారి, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో దుర్గామాతకు పూజలు

నూతనకల్,8అక్టోబర్,ప్రభాతవార్త:



దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలో ప్రతిష్టించిన దుర్గామాతకు మంగళవారం భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహాలక్ష్మి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. మండల కేంద్రంలోని శ్రీమాతా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గా మాతకు పురోహితులు శ్రీరామ్‌శర్మ ఆధ్వర్యంలో బత్తిని లింగయ్య మల్లికాంబ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మారగాని రమేష్‌గౌడ్, బత్తిని మనోజ్, బొడ్డపల్లి ఉదయ్, కామిని కిరణ్, లింగన్న మహేందర్, వంశు, శ్యామ్, మహేష్, ప్రవీణ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయవీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



త్రిపురారం,8అక్టోబర్,ప్రభాతవార్త:

నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి పేదలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం బ్లాక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దానావత్ భాస్కర్ నాయక్, ముడిమాళ్ల బుచ్చిరెడ్డిలు మాట్లాడుతూ రాజకీయ వారసత్వంతోపాటు యువనేతగా చేసిన పలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మనసులో చెరగని ముద్ర వేసిన యువనేత జయవీర్‌రెడ్డి అన్నారు. ఆయన స్ఫూర్తితో పార్టీ నాయకులు ,కార్యకర్తలు సామాజిక సేవా కార్యక్రమాలు కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ధానావత్ భారతి, ఫాక్స్ మాజీ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ నాయకులు అనుముల అనంతరెడ్డి, పార్టీ మండల అనుబంధ సంఘాల బాధ్యులు దనవత్ పద్మ వెంకట్రాం నాయక్, అనుముల వెంకట్‌రెడ్డి, నర్సిరెడ్డి, అమరేందర్‌రెడ్డి, పిటి శ్రీనివాస్, సోమయ్య, రవి నాయక్, మాద ధనలక్ష్మి బాలకృష్ణ తదితరులు ఉన్నారు. ప్రత్యేక పూజలు: సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి జన్మదిన్నాన్ని పురస్కరించుకుని మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు.

## మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన

### దొంగరి గోపికృష్ణ



పెన్‌పహాడ్,8అక్టోబర్,ప్రభాతవార్త:

విజయదశమి సందర్భంగా మండల పరిధిలోని న్యూ బంజారాహిల్స్ తండా గ్రామంలో న్యూస్టార్ బంజారా యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ముఖ్య అతిథిగా విచ్చేసిన దొంగరి గోపికృష్ణ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయని, ఐకమత్యాన్ని చాటుతాయని అన్నారు. యూత్ సభ్యులు మాట్లాడుతూ మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఈ నెల 8నుండి 11వ తేదీవరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూస్టార్ బంజారా యూత్ సభ్యులు సైదులు, రమేష్, ప్రేమ్, శివరాం, హుస్సేన్, జగదీష్, వెంకటేష్ ,రవితేజ, శ్రీహన్ ,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆకస్మిక తనిఖీ

పెన్‌పహాడ్,8అక్టోబర్,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ కార్యాలయాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి అప్పారావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో 2021 ఆర్థిక సంవత్సరం నుండి 2024 వరకు చేపట్టిన ఉపాధిహామీ పనులను కంప్లీట్ మోడ్‌లోకి తీసుకురావాలని అన్నారు. ఈ నమోదులో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను మండల పరిధిలో అయ్యేవాటిని పరిష్కరించుకుని పనులు కంప్లీట్‌మోడ్‌లోకి తేవాలన్నారు. కానియెడల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని తెలిపారు. అదేవిధంగా మండలంలో చేపడుతున్న ప్రణాళిక ప్రక్రియలో వర్కర్లను గుర్తించి గ్రామసభ ఆమోదం తీసుకోవాలన్నారు. ఈ పరిశీలనలో ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు, ఎపివో రవి, ఈసి మహేష్, ఎపిఎం అజయ్ నాయక్, టిఏలు ఏకస్వామి, బుచ్చన్న, రామ్‌కుమార్, వెంకటేశ్వర్లు, అనూష, సిఓలు నగేష్, సరోజ, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బతుకమ్మ వేడుకలు

త్రిపురారం,8అక్టోబర్,ప్రభాతవార్త:



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యారోగ్యశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో పిహెచ్‌సిలో మంగళవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగుల ఆకర్షణీయమైన పూలతో బతుకమ్మలను పేర్చి పండుగ ప్రాశిస్త్యాన్ని ఆటపాటలతో ఆనందోత్సాహలమధ్య సంప్రదాయబద్దంగా కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ ఆర్. శంకర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలైన బతుకమ్మ వేడుకలను తమ సిబ్బంది నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మాతంగి వెంకటయ్య, సూపర్వైజర్ కమలమ్మ, గోపాల్‌రెడ్డి, పుట్టా గోపాల్‌రెడ్డి, యాదమ్మ, లీలావతి, ధనలక్ష్మి, వెంకన్న, ఆశ కార్యకర్తలు ,తదితరులు ఉన్నారు.

## ఘనంగా పూజలందుకున్న దుర్గామాత

పెన్‌పహాడ్,8అక్టోబర్,ప్రభాతవార్త:



దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు దుర్గామాత మండలం లోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండలపాల వద్ద ఘనంగా పూజలు అందుకుంది. ఈ సందర్భంగా మండలంలోని లింగాల కనకదుర్గ దేవాలయంలో చైర్మన్ కేసిరెడ్డి కోటిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద వేద పండితులు ఇరువంటి సత్యనారాయణ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ నల్లపు వెంకటేశ్వర్లు, కార్యదర్శి మామిడి అరవింద్, సలహాదారులు మామిడి శ్రీనివాస్, కోశాధికారి ఏసురాజు, దుర్గయ్య, మాలధార స్వాములు, మహిళలు, భక్తులుపాల్గొన్నారు.

# పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకుందాం

**పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకుందాం**

**-చిట్యాల ఐలమ్మ, మల్లు స్వరాజ్యంలస్ఫూర్తినికొనసాగిద్దాం**

**-ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి**

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

చిట్యాల ఐలమ్మ, మల్లు స్వరాజ్యంల స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత క్యాడర్‌లపై ఉందని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని ఉద్యోగుల భవనంలో ఐద్వా జిల్లా 3వ మహాసభలు జిల్లా అధ్యక్షురాలు కవ్వారు రామేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అనేక దాడులు, హింసలు జరుగుతున్నాయని, అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ అవి ఏమీ నెరవేరక పోగా అన్ని సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని, బీజేపీ ప్రభుత్వం మహిళల హక్కులను హరించేస్తు మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తుందని, మనుధర్మ శాస్త్రంలో




మహిళలను ఇంటికే పరిమితం చేసి అనివేతకు గురిచేయాలని, మహిళల దుస్తుల కారణంగా అత్యాచారానికి గురవుతున్నారని మోడీ ప్రభుత్వం చెప్పిందోని, భక్తిమయంలో ఉంచి వారిని రాజకీయంగా ఎదగకుండా చేస్తున్నారని అన్నారు. మహిళలు ఇప్పటికైనా రాజకీయ పరిస్థితులను గురించి అవగాహన పెంచుకోవాలని అన్నారు. మల్లు స్వరాజ్యం, చాకలి ఐలమ్మ స్ఫూర్తిని తీసుకొని మహిళలు పోరాటాలకు కదలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, జిల్లా ఉపాధ్యక్షురాలు దోనూరు నిర్మల, సహాయ కార్యదర్శి మల్లెపల్లి లలిత, కోశాధికారి కల్లూరి నాగమణి, బత్తుల జయమ్మ, కేసు రెడ్డి జయమ్మ, రేష్మ, మాయరాణి, ఆవుల కలమ్మ, గోపమ్మ, వసంత తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**-రైతు పండించిన అన్ని రకాల ధాన్యానికి బోనస్ చెల్లించాలి**

**-కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా, వినతి**

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి రైతులు పండించిన అన్ని రకాల వరి ధాన్యానికి 500 బోనస్ చెల్లించాలని రైతు సంఘం సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటికే వరి కోతలు ప్రారంభమయ్యాయని, 25 శాతం వరకు పూర్తయ్యాయని, కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం వల్ల తక్కువ రేటుకే ప్రైవేటు వ్యాపారులకు అమ్ముతూ మోసపోతున్నారని, ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ప్రతి గింజ కొనుగోలు ప్రారంభించాలని, ఎన్నికల ముందు చెప్పిన విధంగా కనీస మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించాలని అన్నారు. ప్రభుత్వం చెప్పింది చెప్పినట్టుగా చేయకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఏ మండలానికి ఆ మండలంలో ఉన్న పార్ బాయిల్డ్ రైస్ మిల్లులకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు, రైతు సంఘం నాయకులు యాదిరెడ్డి, మన్నే పద్మారెడ్డి, బోయపల్లి పురుషోత్తం రెడ్డి, గొంగిడి వెంకట్ రెడ్డి, కందాల సుధాకర్ రెడ్డి, కూసుకుంట్ల అయన్ రెడ్డి, మేకల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ వేడుకల్లో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

*గుండాల ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో బండపై సద్దుల బతుకమ్మ పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గుండాలలో ఏడవ రోజు సద్దుల బతుకమ్మ పండుగ నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా నిర్వహించిన సద్దుల బతుకమ్మ ఉత్సవాల్లో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఉత్సవాల్లో పాల్గొని మహిళతో ఆడి పాడి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రాంతంలో ఏడవ రోజు బతుకమ్మ ఆడుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఇందులో పాలుపంచుకొని మీ అందరితో ఆడి పాడినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. దేవతల బండపై బతుకమ్మ ఆడే విధంగా అన్ని రకాల ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ సిబ్బందిని, పంచాయతీ కార్యదర్శిని అభినందించారు. వీరితోపాటు మాజీ జెడ్పీటీసీ మండడి రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ కుంచాల సుశీల అంజిరెడ్డి, మాజీసర్పంచులు మాదరబోయిన సునీత శ్రీనివాస్, కన్నబోయిన మల్లేశ్వరి, మాజీ ఎంపీటీసీ మాదరబోయిన యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే సాగునీరు కేసీఆర్ పుణ్యమే

*గుండాల ప్రభాతవార్త:*



అన్నదాతల చిరకాల స్వప్నం అయినా సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ఒక యజ్ఞముల కేసీఆర్ ప్రాజెక్టులను నిర్మించారని మాజీ జెడ్పిటీసీలు గడ్డమీది పండరి, మండడి రామకృష్ణారెడ్డిలు అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సాగునీటి వనరులు లేకుండా ఎడారిగా మారిన ఆలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు కేసీఆర్ మల్లన్న సాగర్, కొండ పోచమ్మ, బస్వాపురం, నవాబ్ పేట రిజర్వాయర్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారని, వాటి ఫలితాల పుణ్యమే నేడు బిక్కేరువాగులో గోదావరి నది జలాలు ప్రవహిస్తున్నాయన్నారు. బస్తా సిమెంట్‌తో ఎక్కడ ప్రాజెక్టు కట్టారో, ఏ కాలువలో తట్టడం మట్టి తీస్తే ప్రస్తుతం వచ్చే సాగునీరు వస్తుందో వివరంచే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందానని వారు సవాలు వేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల నుంచి వ్యక్తమవుతున్న విమర్శలను కప్పిపుచ్చుకోవడానికే బీఆర్ఎస్ నేతలపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహేశ్వరం మహేందర్ రెడ్డి, బొంగు శ్రీశైలం, గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్, కొల్కొండ రాములు, బండారి శ్రీనివాస్, జంపాల కొమురయ్య, మాదర బోయిన శ్రీనివాస్, పిట్టల పూర్ణచందర్, జేటంగి రాజు, సోమన్న, అట్లా రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి వార్త

# సిహెచ్‌సీ ప్రభుత్వ ఆసుపత్రిలో బతుకమ్మ సంబురాలు

*ఆలేరు ప్రభాతవార్త:*



ఆలేరు మండల కేంద్రంలో స్థానిక సిహెచ్‌సీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆవరణలో మంగళవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. సిహెచ్‌సీ సూపరింటెంట్ స్వప్న రాథోడ్ ఈ బతుకమ్మ వేడుకలను ప్రారంభించగా సిహెచ్‌సీ వైద్య సిబ్బంది ఆయా గ్రామ పంచాయతీల ఆశా వర్కర్లు సాంప్రదాయ బద్దంగా బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ నిదర్శనమని, భవిష్యత్తు తరాలకు తెలిసే విధంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ప్రసాద్ రావు, వెంకట శిరీష, స్వప్న, సిస్టర్లు ఊర్మిళ, మంజుల, ఆరోగ్యశ్రీ సిబ్బంది కాటమయ్య, శ్రీనివాస్, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# దైవచింతలతోనే మానసిక ప్రశాంతత

## ఎమ్మెల్యే

*ఆలేరు ప్రభాతవార్త:*



దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. దేవి శరన్నవరాత్రులు వేడుకలు పురస్కరించుకొని మంగళవారం ఆలేరు మండల కేంద్రంలో కొల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంకు హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి భక్తి భావం కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం జనగాం ఉపేందర్ రెడ్డి దంపతులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుండ్రాజ్ వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, తుంగ కుమార్, గాజుల దశరథ, వెంకటేష్, పిల్లలమరి శంకరయ్య, శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

*ఆలేరు ప్రభాతవార్త:*



ఆలేరు మండలం కేంద్రం సాయి గూడెం గ్రామంలో గ్రామానికి చెందిన కట్ట గోమ్మల సిద్దారెడ్డికి పిల్లిట్ల యాదగిరి వలు కుటు ంబాలకు ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు భయ్యా జ్ఞానేందర్ సహకారంతో మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు టౌన్ అధ్యక్షులు ఎజాస్, సాయి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల మాస రమేష్, ఉపాధ్యక్షులు సురేష్, సెక్రెటరీ శేఖర్, ప్రధాన కార్యదర్శి మల్లేష్, జెయింట్ సెక్రెటరీ ఎల్లయ్య, నాయకులు సురేష్, శ్రీశైలం, నరసయ్య, సత్తయ్య, శ్రీను, వెంకటేష్, ఉపేందర్, మల్లేష్, సంపత్, వెంకటేష్, జావీద్, రాజు, మల్లేష్, నాగరాజు, రాము, శివ, రమేష్, ప్రవీణ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పనుల్లో నాణ్యత లోపించింది

**- పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి**

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 8 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణ పరిధిలో లింగగిరి రోడ్డులోని వెంకటేశ్వర దేవాలయం సమీపంలో కిలోమీటర్ వరకు నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు పనుల్లో నాణ్యత లోపించిందని ఓయు జెఏసి నాయకులు సోమగాని నరేందర్‌గౌడ్, ప్రజా కళాకారుడు బాదె నర్సయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం అస్తవ్యస్థంగా నిర్మిస్తున్న రహదారి నిర్మాణ పనులను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ భారీ సిమెంట్ వాహనాలు నడిచే బైపాస్ రోడ్డు నిర్మాణంలో నాణ్యత లేకుండా నిర్మాణ పనులు జరుగుతున్నా యని రోడ్డు నిర్మాణంలో ఉండగానే అనేక చోట్ల కుంగిపోవడంతోపాటు గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందులున్నాయని ఆరోపించారు. ఇటీవల కురిసిన వర్షాలకు వేసిన రోడ్డు మార్జిన్ మొత్తం పూర్తిగా దెబ్బతిని ఈ గుంతల్లో పడి ధాన్యం ట్రాక్టర్లు,



ఆటోలు ప్రమాదాల బారిన పడుతున్నాయని అన్నారు. రోడ్డు మధ్యలో నిర్మిస్తు న్న డివైడర్ చాలా నాసిరకంగా ఉందని, ఇసుక, కాంక్రీట్ మిక్స్ సరిగా వాడకుండా నిర్మించడం వల్ల త్వరలోనే డివైడర్ పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు కాంట్రాక్టర్ల కమీషన్లకు కక్కుర్తి పడి రోడ్డు నాణ్యత గాలికొదిలేశారని విమర్శించారు. ఉన్నతాధికారులు రహదారి నిరా్మణాన్ని పరిశీల న చేసి రోడ్డును పూర్తిస్థాయిలో నాణ్యతతో నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో నాయకులు అయూబ్, స్థానికులు పాల్గొన్నారు.

# ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం నిర్మాణం రద్దు చేయాలి

**- చింతలపాలెం తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసిన నిర్వాసిత రైతులు**

**- కమీషన్ల కోసమే గత ప్రభుత్వం లిఫ్ట్‌కు ఆమోదించింది**

*చింతలపాలెం అక్టోబర్ 8 ప్రభాతవార్త*

పాత వెల్లటూరు నుండి హుజూర్‌నగర్ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ వరకు చేపట్టిన ముక్త్యాల కెనాల్ లిఫ్ట్ నిర్మాణంను వెంటనే రద్దు చేయాలని నిర్వాసిత రైతులు వినతి ద్వారా కోరారు. మంగళవారం మండలకేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం నిర్వాసిత రైతులు నిరసన చేపట్టి తహసిల్దార్ సురేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాసిత రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులను సంప్రదించకుండా ఎత్తిపోతల పథకానికి సర్వే నిర్వహించారన్నారు. ఇప్పటికే ఎత్తిపోతల పథకాలు ఉండగా మళ్లీ అవే భూము కోసం కొత్తగా ఎత్తిపోతల పథకం అనవసరమని అన్నారు. రైతుల ప్రయోజనం కోసం కాకుండా కమీషన్ల కోసమే ముక్త్యాల బ్రాంచ్ కెనాల్




ఎత్తిపోతల పథకంకు అంకురార్పణ చేశారన్నారు. ఎత్తిపోతల పథకం నిర్మాణానికి నిర్వాసిత రైతులు వ్యతిరేకంగా ఉన్నారన్నారు. ఈ పథకం రద్దుచేసి నిర్వాసిత రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం, మేళ్లచెరువు, వెల్లటూరు, వేపలసింగారం గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కొరకంటి వెంకటరమణ శైలజ భార్య భర్త ఇద్దరూ పీఈటీలుగా ఎంపిక

*మోటకొండూర్ ప్రభాతవార్త:*

డీఎస్సీ 2024 ఫలితాలలో మోట కొండూరు మండల కేంద్రానికి చెందిన భార్య భర్తలు కొరటికంటి వెంకటరమణ, కొరటికంటి శైలజలు ఇద్దరు స్కూల్ అసిస్టెంట్(ఫిజికల్ ఎడ్యుకేషన్), ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా ఉద్యోగాలు పొందారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులు భార్యభర్తలకు అభి నందనలు తెలియజేశారు.



# మాదిగల ర్యాలీ, నిరసన జయప్రదం చేయాలి, చేద్దాం

**-ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ**

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాల భర్తీ చేస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిపై మాదిగల నిరసన ప్రదర్శన బుధవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నామని, కావున ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు, జాతి బిడ్డలు ఈ ప్రదర్శనలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

*గుండాల ప్రభాతవార్త:*

మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి అన్ని రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలని సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గుండాలలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఇప్పటికే వరి కోతలు ప్రారంభమయ్యాయని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం వల్ల తక్కువ రేటుకే ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ప్రతి గింజను కొనుగోలు చేయాలన్నారు. ఎన్నికల ముందు చెప్పిన విధంగా కనీస మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలని అన్నారు.

# పదోన్నతి పొందిన రూరల్ ఎస్ఐకి సన్మానం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



భువనగిరి రూరల్ ఎస్సైగా పనిచేస్తున్న సంతోష్ కుమార్ సీఐగా పదోన్నతి పొందడంతో మంగళవారం బీజేవైఎం జిల్లా నాయకులు బూరుగు మణికంఠ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టుదలతో పని చేస్తే ఫలితం సాధ్యమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సాదినేని ఉపేందర్, తోటకూర వెంకటేష్, సిద్ధం దయానంద్ పాల్గొన్నారు

# చేడే నాగయ్యను పరామర్శించిన జిల్లా దళిత మోర్చ ఎస్సి సెల్ అధ్యక్షుడు

*గుండాల ప్రభాతవార్త:*

మండలంలోని తుర్కలశాపురం గ్రామానికి చెందిన గుండాల మండల బిజేపీ దళిత మోర్చ ఎస్సీ సెల్ అధ్యక్షుడైన చేడే నాగయ్యను జిల్లా బీజేపీ దళిత మోర్చ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుగ్గ దేవేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరుపాక స్వామిలు పరామర్శించారు. ఇటీవల నాగన్న తండ్రి చెడే లతీఫ్ చనిపోయారు. నాగన్న కుటుంబాన్ని పరమార్శించిన లతీఫ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..



# హుజూర్ నగర్ వార్త

# శరన్నవరాత్రి ఉత్సవాల్లో అన్న ప్రసాద వితరణ

**- బారులు తీరిన భక్తులు**

*నేరేడుచర్ల అక్టోబర్ 8 ప్రభాతవార్త*



దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నేరేడుచర్ల పట్టణంలోని నర్సయ్యగూడెం, ఆటోనగర్‌లలో నెలకొల్పిన అమ్మవారి ఉత్సవమూర్తుల పీఠాల వద్ద నిర్వాహకులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదానాన్ని స్వీకరించేందుకు భక్తులు బారులు తీరారు. ఈ అన్నదాన కార్యక్రమాలను మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డిలు ప్రారంభించారు. మొదట అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, లలితా భరత్, కొమరాజు నరేష్, కొణతం సత్యనారాయణరెడ్డి, గణేష్‌రెడ్డి, అంజయ్య, శ్యాంసుందర్‌రెడ్డి, దుర్గారావు, రాగిరెడ్డి గోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెల్లటూరు ఎత్తిపోతల పథకంను రద్దు చేయాలి

*మేళ్లచెరువు అక్టోబర్ 8 ప్రభాతవార్త*




స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో మంగళవారం వెల్లటూరు, ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం వల్ల నష్టపోయే రైతుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం వల్ల భూములకు, రైతులకు భారీ నష్టం జరిగే అవకాశం ఉన్నందున ఎత్తిపోతల నిర్మాణ మంజూరును రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు తీవ్రంగా నష్టం వాటిల్లే పరిస్థితి ఉన్నందున ఇట్టి ఎత్తిపోతల పథకాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించవద్దని, మంజూరు రద్దు చేయాలని కోరుతూ తహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు ఎర్రం రామకృష్ణారెడ్డి, కొండారెడ్డి, వెంకటరెడ్డి, వెంకటాచారి, బాలనర్సింహతోపాటు పెద్ద సంఖ్యలో బాధిత రైతులు పాల్గొన్నారు.

# పారిశుధ్య సిబ్బందికి చీరల పంపిణీ

*వలిగొండ ప్రభాతవార్త:*

వలిగొండ గ్రామపంచాయతీ కార్మికులుగా పని చేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులకు దసరా కానుకగా స్థానిక వ్యాపారవేత్త, కాంగ్రెస్ నాయకుడు ఆయిటిపాముల రవీంద్ర చీరలను పంపిణీ చేసి రూ.10వేలను కానుకగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత వాగ్ధానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభత్వం

తుంగతుర్తి 08 ప్రభాతవార్త

మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిప హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమయ్యారని మాజీ ఎంపిపి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 2 లక్షలు రైతు రుణమాఫీ కాలేదని అన్నారు. వానకాలం సీజన్ పూర్తి కావస్తున్న రైతు భరోసా ఇవ్వలేదని మహిళలకు ఇస్తానన్న 2500 ఆర్థికసాయం అందలేదని అన్నారు. బతుకమ్మ చీరలు ఆసరా పెన్షన్, 4000 పెన్షన్ ఇవ్వలేదన్నారు. వంట గ్యాస్ సబ్సిడీ 500 ఇంతవరకు ఎవరి ఖాతాలో జమ కాలేదని అన్నారు. ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి అధికారం చలాయిస్తుందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో గత ప్రభుత్వం నిర్మించిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రారంభోత్సవ శిలాపలకాన్ని ధ్వంసం



చేసిన వారిని కఠినంగా శిక్షించి వెంటనే శిలాపలకాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలను తుంగతుర్తిలోనే నిర్మాణం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, గోపగాని శ్రీనివాస్, ఉప్పుల నాగమల్లు, గోపగాని వెంకన్న, మట్టిపెల్లి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులుగా గుజ్జ భాస్కర్

తుంగతుర్తి 08 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గుజ్జ భాస్కర్ నాలుగోసారి రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన టిఎస్ రాష్ట్ర 35వ కౌన్సిల్ సమావేశాల్లో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి మరియు పిఆర్‌టియు టిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్‌రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. తాను ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేయడంతో పాటు పిఆర్‌టియు సంఘం బలోపేతం కోసం తన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు. వీరి ఎన్నిక పట్ల తుంగతుర్తి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులు పాటి సుధీర్‌రెడ్డి, పోతురాజు చంద్రశేఖర్, రఘుపతి, సంతోష్‌కుమార్, శ్రీదేవి, జిల్లా బాధ్యులు గోసుల వెంకన్న, శ్రీరాములు, గొడుగు అబ్బయ్య, పోలేపాక వీరమల్లు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## వీధిలైట్లు అందజేయడం హర్షణీయం

తుంగతుర్తి 08 ప్రభాతవార్త



మండల పరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రేగటి రవి, రేగటి వెంకటేష్ గ్రామానికి వీధిలైట్లు అందజేయడం హర్షణీయమని మాజీ సర్పంచ్ ఉప్పునూతల ప్రణీత జై చందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం గ్రామంలోని వీధులకు 40 లైట్లు అందజేయగా గ్రామ కార్యదర్శికి మాజీ సర్పంచ్ జయచందర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి వీధిలైట్లు అందించినందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆకారపు ఎల్లయ్య, గడ్డం శివ, పోడెటి యాదగిరి, ఆకారపు ముత్తిలింగం, మాజీ సర్పంచ్ ఆకారపు సైదులు, కొల్లూరి నర్సయ్య, రేపటి నర్సయ్య, భోనగిరి ఉప్పలయ్య పాల్గొన్నారు.

## దుర్గామాతకు ఆరవరోజు పూజలు నిర్వహించిన భక్తులు

పెన్‌పహాడ్,8అక్టోబర్,ప్రభాతవార్త:

దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ధూపహాడ్ గ్రామంలో మంగళవారం 6వ రోజు గ్రామంలో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. మహాలోక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గామాతకు కనకదుర్గ సీడ్స్ పెస్టిసైడ్ యజమాని బిట్టుత హరీష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు నరేంద్రశాస్త్రి,స్రవంతి అమ్మవారు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించగా, కోట సుదర్శన్ హరిత, మసనం మధు పద్మ,వెంటమ్మ ,పబ్బతి శంకరమ్మ, సుంకరి కాంతమ్మ, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండలంలోని వెల్దేవి గ్రామానికి చెందిన బీఆర్ఎసన యువ నాయకులు పిల్లి సతీష్ డెంగ్యూ జ్వరంతో మరణించారు. మంగళవారం సతీష్ దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంజయ్య, మాజీ మండల రైతు కోఆర్డినేటర్ మేఘాల రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మహేంద్రనాథ్, మాజీ సర్పంచ్ పిల్లి శ్రీకాళ సుందర్, జనార్ధన్ రెడ్డి, గంగయ్య, ఎలేందర్, కడారి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అలంకరణలో దుర్గామాత

### కుంకుమార్చనలు నిర్వహించిన మహిళలు

పెన్‌పహాడ్,8అక్టోబర్,ప్రభాతవార్త:



దేవ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.మండల వ్యాప్తంగా పలు యూత్ సభ్యులు, కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాల వద్ద మహిళలు వద్ద కుంకుమ పూజలు నిర్వహించారు.ఇందులో భాగంగా మండల కేంద్రంలోని మీ సేవ వద్ద యాదవ యూత్‌వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంవద్ద వేదపండితులు ఇరువంటి విజయ్ కృష్ణ శర్మ ఆధ్వర్యంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారు మహాలక్ష్మి స్వరూపంలో ఇరువైపులా గజరాజులు ఉండగా, చతుర్భుజాలతో ఒక హస్తం,అవే ముద్రతో రెండు హస్తాలో కమలాలతో,ఒక హస్తంతో కనకధార కురిపిస్తూ తన చల్లని చూపులతో లోకాలను కాపాడుతుందని ఈ రోజు మహాలక్ష్మి అమ్మవారిని ఉపాసిస్తే శీఘ్రఫలితాలు కలుగుతాయని ,దర్శించుకున్నవారికి సౌభాగ్యం,అష్టసిద్ధులు ప్రసాదిస్తుందని అర్చకులు తెలిపారు.ఈ పూజా కార్యక్రమంలోస్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి తమ పసుపుకుంకుమలు చల్లగా చూడాలని , పిల్లా పాపలను ఆయురారోగ్యాలతో కాపాడాలని వేడుకున్నారు.కుంకుమ పూజకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన కమిటి సభ్యులు మెంతబోయిన మల్లేష్ వారి బృందానికి భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.




## దుర్గాదేవి మండపం వద్ద అన్నదానం

తిరుమలగిరి 08 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహాలక్ష్మి దేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారికి ప్రత్యేకంగా నైవేద్యాలు, మంగళహారతులతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్‌ఫెక్టర్ సురేష్, నరేష్, వీరేష్, కడెం లింగయ్య, దీనదయాళ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సామెల్‌కు ఘన స్వాగతం

తిరుమలగిరి 08 ప్రభాతవార్త



మండలంలోని తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ తీసుకొచ్చిన సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్‌కు మంగళవారం తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో తుంగతుర్తి నియోజకవర్గంలోని రెడ్డిగూడెం, మద్దిరాల, నూతనకల్, తుంగతుర్తి మండలాల 30 మంది లబ్దిదారులకు సిఎంఆర్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వై.నరేష్, పేరాల వీరేష్, సుంకరి జనార్ధన్, జమ్మిలాల్, కందుకూరి లక్ష్మయ్య, ప్రియలతరాముగౌడ్, సుధాకర్, వంశీ, ప్రేమ్‌చంద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నాగార్జునసాగర్ 08 ప్రభాతవార్త

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు. నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీ 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం దివ్య ఫోటో స్టూడియో సురేష్ ఆధ్వర్యంలో స్థానిక కమలా నెహ్రూ దవాఖానాలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి వైస్ చైర్మెన్ లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మెన్ తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, నందికొండ చైర్‌పర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ, వైస్ చైర్మెన్ నాగరాణి, రాంబాబు, సంతోష్‌కుమార్, బాలాజీ, ఖాసీం, భాను, కిషోర్, వెంకటేష్, శివ, గిరి, రామ్మోహన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మత్స్యకారులను ఆర్థికంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్లడమే ప్రభుత్వ ధ్యేయం

### -రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** మత్స్యకారులను ఆర్థికంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్లడమే ప్రభుత్వ ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని గౌరాయపల్లి గ్రామంలో చేపల చెరువులో 30వేల చేపపిల్లలను జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగేతో కలిసి చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 100 శాతం సబ్సిడీతో చేప పిల్లలను చెరువులలో వదలడం వల్ల మత్స్యకారులకు, ముదిరాజులకు ఆర్థికంగా ఎదగడానికి వీలుంటుందని అన్నారు. మత్స్యకారులకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. చెరువులలో సమృద్ధిగా నీరు ఉన్నందున చేప పిల్లలు పెంచడానికి ప్రభుత్వం సహాయం అందిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గోదావరి నుండి నీళ్లు విడుదల కావడంతో మత్స్యకారులు అందరు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని అన్నారు. మత్స్యకారులకు ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. మత్స్యకారుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడం కోసం చేపల ఉత్పత్తిని పెంచడం జరుగుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా ముందుకు వెళ్ళడానికి మహిళా శక్తి స్కీమ్ ద్వారా జిల్లాలో కొత్తగా



మహిళా సంఘాలు ఏర్పాటు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి రాజారామ్, మత్స్య సహకార సంఘ జిల్లా అధ్యక్షులు సంజయ్, ఉపాధ్యక్షులు డైరెక్టర్లు కృష్ణ, ఝాన్సీ రవిశంకర్ సతీష్, శంకరయ్య కుమార్, నరసింహ, మత్స్యకారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించినప్పుడే నిజమైన సంబరాలు

### -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ యశోద

**మోటకొండూర్ ప్రభాతవార్త:** పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించినప్పుడే నిజమైన బతుకమ్మ సంబరాలు అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ యశోద అన్నారు. ఆమె మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేం దంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో పాల్గొని మా ట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆరోగ్య సిబ్బంది అ పమత్తంగా ఉండాలని, ప్రజలకు సేవలందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 25 మంది ఆశా కార్యకర్తలకు చీరలు పంపిణీ చేసి బతుకమ్మ సంబరాలలో పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ రామకృష్ణ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ శిల్పని, డిపిహెచ్ఎన్ఓ సత్యవతి, హెల్త్ ఎజికేటర్ కృష్ణ, డాక్టర్ విజయ్, ఎంఎల్‌హెచ్‌పీలు డాక్టర్ శివాని, హారిక, పార్వతమ్మ, హెచ్ఈఓ నరసింహ, హెల్త్ సూపర్వైజర్‌లు సుగుణ అంజుమ్, ఆరోగ్య కార్యకర్తలు సుభాషిని పద్మావతి, నిర్మల అరుణ ధన, విజయ రాణి, స్టాఫ్ నర్స్ రజిత, ఫార్మసిస్ట్ మమత, హెల్త్ అసిస్టెంట్ సైదులు అంజయ్య, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, ఎల్‌డి కంప్యూటర్ సందీప్, ఆయా జయమ్మ, అన్ని గ్రామాల ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

*వలిగొండ ప్రభాతవార్త:*



వలిగొండ పట్టణంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత మండపంలో మంగళవారం అమ్మవారు మహచండి అవతారంలో దర్శనం ఇవ్వగా రుద్రహోమం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కుంభం శివాజీ యువజన సంఘం సభ్యుడు కావడంతో ఆయనను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఇటీవల కాలంలో మృతి చెందిన బోళ్ల బాలమణి, కాట శౌరి కుటుంబాలను పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా వలిగొండ మూసి బ్రిడ్జి మరమత్తు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, కొండూరు భాస్కర్, బత్తిని లింగయ్య, సహాదేవ్, ఆయిటిపాముల రవీంద్ర, గరిసే రవి, ఉలిపే మల్లేశం, కాసుల వెంకన్న, కొండూరు సాయి, ఎమ్మె మల్లేశం, నవీన్, బీమా నాయక్, గుండు దానయ్య, బెలిదె నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్ర ప్రవీణ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో సింహం ద్వారా నుండి పాతగుట్ట రోడ్డు వరకు బ్రిడ్జిని నిర్మించారు. అయితే ఈ యొక్క బ్రిడ్జిని తొలడిస్తానని గత అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పట్టణ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందని, కానీ ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలు అయినా కూడా ఇంతవరకు బ్రిడ్జిని తొలగించడం లేదని, దీనివల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఆ యొక్క బ్రిడ్జిని తొలగించి పట్టణంలో ఉన్నటువంటి రోడ్లను పునరుద్ధరించి ప్రజల సౌకర్యం కోసం కొత్త రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాదురి లచ్చయ్య, స్టేట్ సెల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి జిల్లా భానుచందర్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు బందారపు మల్లేష్, బోడ రాధా, పట్టణ బీజేవైఎం అధ్యక్షులు బోడ బుచ్చిబాబు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు నెమ్మోజు నరేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు బూడిద నవీన్, రైతు మోర్చా అధ్యక్షులు సుడుగు రాజిరెడ్డి, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు వాల్మీకి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన నాయకులు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త*



ఇటీవలి లండన్ పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి తెలంగాణకు తిరిగివచ్చిన నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంకు మండల నాయకులు ఘనంగా ఎయిర్‌పోర్టులో ఘనంగా సన్మానించి స్వాగతించారు.ఆయనను శాలువాలతో సన్మానించి స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.స్వాగతం పలికిన వారిలో ఇడుకుళ్ళ సంపత్, వారాల రమేష్, రేగట్టె నర్సింహ్మారెడ్డి,పాశం శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైన్‌షాపులో చోరీ

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్డుపై ఉన్న సునీత వైన్స్‌లో సోమవారం రాత్రి చోరీ జరిగింది. వైన్స్‌లో ఉన్న రూ.20వేల నగదును, 20 ఫుల్‌బాటిల్స్, సీసీ కెమెరాల కంప్యూటర్‌లను ఎత్తుకెళ్ళారు. ఈ మేరకు కేసు వైన్స్ నిర్వహకుల ఫిర్యాదు మేరకు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణయ్య తెలిపారు.

# సీపీయం గ్రామశాఖ ఎన్నిక

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*

మండలంలోని పల్లెర్ల గ్రామ సీపీయం నూతన శాఖను మంగళవారం ఎన్నుకున్నారు. మండల సీపీయం కార్యదర్శి వేముల భిక్షం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామానికి చెందిన గునబోయిన స్వామిని సీపీయం గ్రామశాఖ కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు.

# డీఎస్సీలో ముగ్గురికి ఉద్యోగాలు

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*

ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో మండల కేంద్రానికి చెందిన ముగ్గురికి ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మజ్జిగ బాలరాజు, మజ్జిగ మంజుల, మల్లం శ్రవంతిలు ఎంపికయ్యారు. వారిని మండల కేంద్రానికి చెందిన పలువురు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు అభినందించారు.

# సభల ఒంటరి మహిళ మండల కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



**తుర్కపల్లి ప్రభాతవార్త:** సభల ఒంటరి మహిళ మండల కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు పిలుపు సమస్త ప్రోత్సాహకంతో తుర్కపల్లి మండలం కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద 30 మంది ఒంటరి మహిళలు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి పాల్గొని మాట్లాడుతూ.. ఒంటరి మహిళలను సమాజంలో చిన్నచూపు చూడవద్దని, అందరితోనూ సమానంగా వారి సంతోషాలను గౌరవించాలని అన్నారు. వారికి కుటుంబం భారం పిల్లల బాధ్యతలు ఎక్కువగా ఉంటాయని, వారి హక్కులను కాపాడి ప్రభుత్వ పథకాలను అందేలా చూస్తామని అన్నారు. పిలుపు సంస్థ ఆధ్వర్యంలో 11 గ్రామాల్లో 238 మంది ఒంటరి మహిళ సంఘాల సభ్యులు సంస్థ తరపున ధైర్య సహసాలను వారికి ఆర్థికంగా సహాయపడడం బయటికి వెళ్లలేని కుటుంబాలను ఆర్థికంగా నిలబెట్టుకునే సమస్త వెన్నంటి ఉండి నడిపించినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒంటరి మహిళలతో పాటు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబురాలు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట నందు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో దేవి శరనవరాత్రోత్సవాలలో భాగంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తే అమ్మ వారి దీవెనలు ఈ శిక్షణ సంస్థల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు నిండుగా ఉండాలని ప్రార్థించారు. అలాగే ప్రజలందరూ సుఖ: సంతోషాలతో ఉండాలని, అమ్మవారి కృప ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రంలో విద్యార్థులు సుమారు 100 మంది, కార్యాలయ సిబ్బంది రాజశేఖర్ కైసర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి కే.ధనంజనేయులు, సెంటర్ ఇన్చార్జి జానకి రాములు నిర్వహించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**తుర్కపల్లి ప్రభాతవార్త:** తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ద్వారా మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను యూత్



కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలు యాదవ్ అంద జేశారు. గ్రామానికి చెందిన బింగి ధనకోట, గుండెపోయిన బాలకృష్ణలకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లె బోయిన కుమార్, గుండెబోయిన ప్రవీణ్, తునికి మధుకర, కసిరబోయిన శ్రీకాంత్, గుండెబోయిన భరత్, రాసాల జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# ముళ్ల పొదలు, కంపచెట్లతో నిండిన ఎన్ఎస్పీ గృహాలు

**- పాములు, తేళ్లు, విష కీటకాలతో ఇబ్బంది పడుతున్న వైనం**

**- పట్టించుకోని మున్సిపల్, ఎన్ఎస్పీ అధికారులు**

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 8 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్ఎస్పీ సిబ్బంది నివాస గృహాలు పరిసరాలు మొత ్తం ముళ్ల పొదలు, కంపచెట్లతో నిండి అడవిని తలపిస్తున్నాయి. దీంతో ఇందులో నివసిస్తున్న ఉద్యోగులు, ఇతర సిబ్బంది పాములు, తేళ్లు, విష కీటకాలతో నిత్యం ఇబ్బందులు పడుతూ క్షణక్షణం భయం భయంగా రోజులు గడుపుతున్నారు. ఎన్ఎస్పీ పరిధిలో మొత్తం 71 నివాస గృహాలు ఉండగా ఇందులో రెండింటిలో ఎన్ఎసీ ్ప అధికారిక కార్యాలయాలు, 41 గృహాల్లో ఉద్యోగుల కుటుంబాలు, ఇతరులు నివాసం ఉంటున్నారు. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఎన్ఎస్పీ గృహాల ఆవరణలన్నీ కంపచెట్లు, ముళ్లపొదలు పెరిగి మర అడవుల ప్రాంతంగా ఎన్ఎస్పీ నివాస గృహాలు మారాయి. వీటితో చెట్లతో నిండిన ప్రాంతాల్లో పాములు, తేళ్లు, ఇతర విష కీటకాలు చేరి ఎప్పుడు ఏం జరుగుతుందో, ఏ విష కీటకం కాటు వేస్తుందోనని ప్రాణభయంతో రోజులు గడిపే పరిస్థితి ఉందని నివాస గృహాల వారు వాపోతున్నారు. ముళ్ల పొదలు పెరిగి



ప్రమాదకరంగా ఉన్న వాటిని శుభ్రంచేయాల్సిన మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్ఎస్పీ ఉన్నతాధికారులు పరిసరాలను సంబంధిత అధికారులకు చెప్పి మున్సిపల్ సిబ్బంది ద్వారా ముళ్ల పొదలు, చెట్లు శుభ్రం చేసి పారిశుద్ధ్యం మెరుగుపరచాలని వారు కోరుతున్నారు.

## నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

తన పదవి కాలంలో నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మానాయికుంట గ్రామానికి చెదిన బోడ అయిలమ్మ ఇటీవల వరద నీటిలో కొట్టుకుపోయి మృతి చెందగా ఆమెకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.5లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 13 కోట్లతో సీసీ రోడ్ల నిర్మించినట్లు, గత ప్రభుత్వంలో అసంపూర్తిగా వదిలేసిన చెక్ డాం పనులను పూర్తి చేసినట్లు తెలిపారు. మూసి వాగులో ఐదు చెక్ డ్యాములు మంజూరు చేయిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూసి ప్రక్షాళన చేస్తుందని అన్నారు. గంధమల్ల చెరువు ద్వారా మోత్కూర్ బిక్కేరులోని నీటిని విడుదల చేయించామని అన్నారు. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. బొడ్డుగూడెం వాసి గుండు నరసమ్మకు సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ



చేశారు. అనంతరం అదే గ్రామంలో ఇటీవల మృతి చెందగా నన్నుబోతూ లక్ష్మి చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళి అర్పించి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, మండల అధ్యక్షుడు లింగయ్య యాదవ్, నాయకులు ఇటికల చిరంజీవి, నిమ్మనగోటీ జోజి, పాశం సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షుడు దేశబోయిన వీరయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ తరాల శ్రీశైలం, ఊట్కూరి నరసింహ, ఉప్పుల నాగేష్, తరాల శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ ఓటర్ జాబితా రూపకల్పన

**-రా ష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి**

**-నవంబర్ 6లోపు గ్రాడ్యుయేట్, టీచర్స్ స్థానాల ఎమ్మెల్సీ స్థానాలకు ఓటర్ నమోదు గడువు**

*భువనగిరి ప్రభాతవార్త:*



రాష్ట్రంలో త్వరలో ఖాళీ కానున్న టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం పక్కాగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నాగిరెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పనపై జిల్లాల కలెక్టర్‌లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ జిల్లాల ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు, వరంగల్ - ఖమ్మం - నల్లగొండ జిల్లాలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానం తేదీ 29.03.2025న ఖాళీ కానున్నందున, వీటి భర్తీ కోసం జాబితా రూపకల్పన నిబంధనల ప్రపకారం చేపట్టాలని కలెక్టర్లకు సీఈఓ ఆదేశించారు. ఓటర్ నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ స్థానాలు, ఓటర్ నమోదపై అక్టోబర్ 16, అక్టోబర్ 25న వార్త పత్రికలలో నోటీసు జారీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమలో జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, రెవెన్యూ డివిజనల్ అధికారులు అమరేందర్, శేఖర్ రెడ్డి, మండల తహసిల్దార్లు, ఎలక్షన్ సెల్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



మున్సిపల్ పరిధిలోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 70 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, మండల కార్యదర్శి తోట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య, చింతల శ్రీశైలం, బీసీ సెలల్ అధ్యక్షులు మక్తల రమేష్, కొట్టం కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాలకీడు మండలంలో కలెక్టర్ అకస్మిక పర్యటన

**- పిహెచ్‌సి, తహసిల్దార్, గ్రామపంచాయితీ కార్యాలయాల్లో తనిఖీలు**

*పాలకవీడు అక్టోబర్ 8 ప్రభాతవార్త*

పాలకవీడు పిహెచ్‌సికి రెగ్యులర్ ఎంబిబియస్ డాక్టర్‌ని త్వరలోనే నియమిస్తామని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. పాలకవీడు మండలకేంద్రంలోని పిహెచ్‌సి, తహసిల్దార్, గ్రామపంచాయితీ కార్యాలయాల్లో మంగళవారం అకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత ్వం సన్నరకం వడ్ల మద్దతు ధరపై రూ.500 బోనస్ ప్రకటించిందని అన్నారు. మండలంలో 17వేల ఎకరాలలో 45వేల మెట్రిక్ టన్నుల సన్నరకంవడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసే అవకాశం ఉందన్నారు. దానికి సంబంధించి మండల అధికారులు యూనిట్‌గా ఏర్పడి తగు చర్యలు తీసుకోవాలన్నారు. దసరా సెలవులు పూర్తయ్యేలోపు పాఠశాలల్లో మౌళిక వసతులు పూర్తి చేయాలని ఆదేశించారు. పంటనష్టం నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించామన్నారు. మాజీ ఎంపిపి గోపాల్ కస్తూరిబా పాఠశాలలో ట్రాన్స్‌ఫార్మర్ ఇబ్బందులు జిల్లా



కలెక్టర్‌కు వివరించగా తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని మండల ఎంఈవోను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి 100 రోజులు ఉపాధి పనులు కల్పించి ఆలస్యం చేయకుండా బిల్లులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ కమల ాకర్, ఎంపిడివో లక్ష్మి, ఏవో కళ్యాణ చక్రవర్తి, అనురాధ, దనమ్మ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని పూర్తిగా స్థానిక రైస్ మిల్లులకు కేటాయించాలి

**-రైతు సంఘాలు**

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

మండలంలో వచ్చిన వరి ధాన్యాన్ని మొత్తం మండలంలో గల 11 రైస్ మిల్లులకే మండల ధాన్యాన్ని కేటాయించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో రెవెన్యూ అదనపు జిల్లా కలెక్టర్ బెన్ శోనల్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శిలు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కోట రామచంద్రారెడ్డిలు మాట్లాడుతూ.. వానాకాలం వరి కోతలు ప్రారంభమయ్యాయని, ఐకేపీ పీఎసిఎస్ ద్వారా ప్రభుత్వం వెంటనే కొనుగోలు ప్రారంభించాలని, అదేవిధంగా మార్కెట్‌లో వచ్చిన మండల వ్యాప్తంగా ధాన్యాన్ని పోచంపల్లి మండలంలోని సంబంధించిన రైతుల ధాన్యాన్ని 11 మిల్లకే కేటాయించాలని వారు కోరారు. గతంలో పండించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు కొంత కేటాయించిన మిగత ధాన్యాన్ని ఇతర మండలాలకు ఇతర జిల్లాలకు కేటాయించడంతో రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని, అక్కడి రైస్ మిల్లర్లు క్వింటాల్‌కు రెండు కిలోలు నుండి మూడు కిలోల చొప్పున తరుగు పేరుతో రైతులకు ధాన్యాన్ని కోత పెట్టారని, దీనివల్ల రైతాంగం రైతులు తీవ్రమైన నష్టానికి గురైనారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే రైతులకు నష్టం జరగకుండా ఈ పంటను మండలంలోని రైస్ మిల్లర్లకు మాత్రమే కేటాయించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని వారు అన్నారు. 11 రైస్ మిల్లులకు దిల్వ చేసుకునే కెపాసిటీ ఉన్నదని వారు తెలిపారు. కావున మండల వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఇప్పటినుండే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని రైతులు నష్టపోకుండా చూడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, రైతులు యాద్ రెడ్డి, గొంగిడి వెంకట్ రెడ్డి, మన్నె పద్మా రెడ్డి, బోయపల్లి పురుషోత్తం రెడ్డి, వారాల వెంకట్ రెడ్డి, కందాల సుధాకర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, మేకల నరసింహ, పాండు రెడ్డి, బాల్ రెడ్డి, బొక్క ధర్మా రెడ్డి, పద్మా రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీమహాలక్ష్మి అలంకారంలో అమ్మవారి దర్శనం

## -భక్తి శ్రద్ధలతో మహా చండియాగం నిర్వహించిన భక్తులు

## -ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో కార్యక్రమం

రాజాపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త :

రాజాపేట మండల కేంద్రంలోని మహాత్మగాంధీ కూడలి వద్ద ఏర్పాటు చేసిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గా అమ్మవారు మంగళవారం శ్రీమహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనం చేసుకున్నారు. మండపం వద్ద హోం నిర్వహించారు. సుమారు ఆరు గంటల పాటు ఏకదాటిగా నిర్వహించిన విశేష మహా చండియాగంలో పలువురు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఫ్రెండ్స్ యూత్ నిర్వాహకులు కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హోమం నిర్వహించడం వల్ల ప్రజలు, గ్రామం సుఖ సంతోషాలతో ఉంటారని, అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తెలిపారు. కార్యక్రమం నిర్వహణ పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేసి అభినందించారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాలతో కదిలిన రెవెన్యూ యంత్రాంగం

## -షాషా కంపెనీ భూములను సర్వే చేస్తున్న అధికారులు

రాజాపేట, అక్టోబర్ 8,ప్రభాతవార్త :

రాజాపేట మండలం బేగంపేట రెవెన్యూ పరిధిలోని 216 సర్వే నెంబర్‌లోని షాషా ప్రాపర్టీస్ ప్రైవేట్ కంపెనీవారు తమకున్న 140 ఎకరాల స్థలం కంటే ఎక్కువగా కబ్జా చేశారని ఆరోపణలు రావడంతో రెవెన్యూ అధికారులు మంగళవారం సర్వే కార్యక్రమం చేపట్టారు. సమీప బాధిత రైతులు తమ స్థలం కబ్జా చేశారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, తహశీల్దార్‌లకు విన్నవించుకోగా మంగళవారం తహశీల్దార్ దామోదర్, ఆర్ఐ రమేష్, సర్వేయర్ బృందం సర్వే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. 216 సర్వే నెంబర్‌లోని అటవీభూమి 216/2 హద్దు రాళ్లను ఏర్పాటు చేశారు. 29వ బిట్టు హద్దు రాళ్లను గుర్తించారు. 216/30 సర్వే నెంబర్‌లోని 8 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తిస్తూ హద్దు రాళ్లను ఏర్పాటు చేశారు. పరిసర ప్రాంత రైతులు, షాషా ప్రాపర్టీస్ ప్రైవేట్ కంపెనీ కొనుగోలు చేసిన 140 ఎకరాల హద్దు రాళ్లను బుధవారం ఏర్పాటు చేయనున్నట్లు రెవెన్యూ అధికారులు



వివరించారు. పూర్తి నివేదికను రెండు రోజుల్లో సిద్ధం చేసి అధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం, మాజీ జెడ్పీటీసి భిక్షపతి గౌడ్, మంత్రాల సుమన్, పలు పార్టీల నాయకులు, బాధిత రైతులు, గ్రామస్తులు సర్వే చేసే సమయంలో ఉన్నారు.

## అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు,అన్నదానం

నార్కట్‌పల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను మండలమంతటా ఘనంగా నిర్వహిస్తున్నారు.పట్టణ కేంద్రంలో బస్టాండ్ వద్ద గల దసరా గుడి గద్దెపై నెలకొల్పబడిన అమ్మవారి మండపంలో మంగళవారం మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మ సన్నిధిలో పట్టణానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, స్థానికులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మాజీ జడ్పీటీసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్,ఎంపీటీసిల ఫోరం మాజీ అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు వడ్డెగోని నర్సింహ్మా, రాధారపు భిక్షపతి, విజయలక్ష్మి,సట్టు సత్తయ్య, ఐతరాజు యాదయ్య, పుల్లెంల అచ్చాలు, లింగాల రాములు, వేముల నర్సింహ్మా, కొప్పు శ్రవణ్, లింగాల యాదయ్య, దూదిమెట్ల వెంకన్న, బోయపల్లి శ్రీను, ముంత నర్సింహ్మా, ముంత సత్తెమ్మ, మాదాసు నర్సింహ్మా, యల్లయ్య తదితర ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త



శ్రీశ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను నార్కట్‌పల్లి 13వ వార్డులో నెలకొల్పిన అమ్మవారి మండపంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు.గత 12 సంవత్సరాలుగా నిరవధికంగా నిర్వహిస్తున్న ఉత్సవాల 13వ వారి షకోత్సవం సందర్భంగా మరింత వైభవంగా పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.మంగళవారం మహాలక్ష్మి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారిని భక్తులు భక్తిభావంతో కొలుచుకుని ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహి ంచారు. కార్యక్రమంలో కమిటి సభ్యులు, భవానీ మాలాధరులు, స్థానిక మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పీఆర్‌టీయు(టీఎస్) రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడిగా హనీస్ అహ్మద్

వలిగొండ ప్రభాతవార్త:



వలిగొండ మండలంలోని వర్కట్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగ పనిచేస్తున్న హనీఫ్ అహ్మద్‌ను హదరాబాద్‌లో రెండు రోజులు జరిగిన ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో 2024-2026 సంవత్సరాలకు రాష్ట్ర సంఘం ఎన్నికల్లో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హనీఫ్ అహ్మద్ మాట్లాడుతూ.. నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని తెలిపారు.

## గెలుపొందిన క్రీడాకారులకు ట్రోఫీలు ప్రధానం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన జట్టులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య ట్రోఫీలు అందజేశారు. మొదటి బహుమతి రూరల్ పోలీసుల జట్టుకు, రెండవ బహుమతి ట్రాఫిక్ పోలీసుల జట్టుకు, మిగతా జట్టులకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు.



# కాల్వపల్లిలో బీజేపీ సభ్యత్వ నమోదు

రాజాపేట అక్టోబర్ 8 ప్రభాతవార్త :



రాజాపేట మండలం కాల్వపల్లిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం చేపట్టారు. కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మెండు భగవాన్‌రెడ్డి, రేణికుంట మాజీ ఉప సర్పంచ్ బూర్గు శేఖర్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు సిద్దుల రాము, ప్రధాన కార్యదర్శి కాకల్లా శ్రీకాంత్, వడ్లకొండ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పలువురికి చోటు

### -అభినందించి కృతజ్ఞతలు తెలిపిన జిల్లా, మండల శాఖ

రాజాపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త:

పిఆర్‌టియు టిఎస్ 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో రాజాపేట మండలానికి చెందిన పలువురు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామకమైనట్లు మండల శాఖ అధ్యక్షులు సంపతి సుబ్బరాజు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పారుపల్లి ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు యం.శశికుమార్, నమిల ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ టీచర్ ఎం. శ్రీనివాసరెడ్డి, గణిత స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు కె.ప్రదీప్‌కన్నా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారిని జిల్లా అధ్యక్షులు కుంట్ల అమరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్,మండల అధ్యక్షులు సంపతి సుబ్బరాజు, ప్రధాన కార్యదర్శి గౌటె బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

# శ్వేత దుస్తులతో రాజాపేటలో బతుకమ్మ వేడుకలు

రాజాపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త :



రాజాపేట మండలంలో ఏడవరోజు మంగళవారం బతుకమ్మ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చిన మహిళలు ప్రధాన కూడళ్ళల్లో దేవాలయాల వద్ద పలు ప్రత్యేక చోట్ల బతుకమ్మలను ఏర్పాటు చేసి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ వేడుకలు కొనసాగించారు. రాజాపేటలోని ఆర్యవైశ్య మహిళలు శ్వేత వర్ణం దుస్తులు ధరించి పండుగ జరుపుకున్నారు. సమీప కొలనులో బతుకమ్మను నిమజ్జనం చేసి పాటలు పాడుతూ ప్రసాదం పంపిణీ చేశారు.

# పల్లె పహాడ్ గ్రామంలో ఘనంగా చండీ హోమం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో శ్రీ దుర్గా భవాని సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో గ్రామస్తులు మంగళవారం ఆశ్వయుజ శుద్ధ పంచమి షష్టి రోజున చండీ హోమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి శ్రీ మహాలక్ష్మీ దేవి అవతారంలో అమ్మవారికి తెలుపు వర్ణం అలంకరణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం చండీ హోమాన్ని నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. వారికి నైవేద్యంగా రవ్వ కేసరి, చెక్కర పొంగలి సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాళ్ల బండి లంకేశ్వర చార్యులు, పురోహితులు పత్తిపాక శాంతన్, నల్ల నాగుల రామకృష్ణ, వినోద్ ఆచార్య, మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి, జూల మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, జస్వంత్, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్, లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ గోరేనాథ్ తదితరులు పాల్గొన్నారు.